بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

సంపుటి 6 సంచిక 45

వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

11 నవంబర్, 2021 క్రీ, శ. 11 నభువ్వత్ 1400 హి, శ.

05 రబీఉస్సాని 1443 హి, ఖ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَطِیۡعُوا اللّٰہَ وَاَطِیۡعُوا الرَّسُوۡلَ وَاحۡذَرُوۡا ۚ فَاِنۡ تَوَلَّیۡتُمۡ فَاعۡلَمُوۡۤا اَنَّمَا عَلٰی رَسُوۡلِنَا الۡبَلٰغُ الۡمُبِیۡنُ

అనువాదం: అల్లాహ్‌కు విధేయులగుడు, ప్రవక్తకు విధేయులగుడు, (దుష్టత్వముల నుండి ) దూరముండుడు. మీరు విముఖులైనచో మా ప్రవక్త పని స్పష్టమైన సందేశము నందించుట మాత్రమే నని ఎరుగుడు.

(మా ఇదాహ్: 93)

నేను నా జమాఅత్ సభ్యులకు చేయు ఉపదేశమేమనగా, గర్వమును వీడండి. ఎందుకనగా మన వైభవోపేతుడైన, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు గర్వమనేది చాలా అయిష్టమైనది.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

నేను నా జమాఅత్ సభ్యులకు చేయు ఉపదేశమేమనగా, గర్వమును వీడండి. ఎందుకనగా మన వైభవోపేతుడైన, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు గర్వము అనేది చాలా అయిష్టమైనది. కాని గర్వము అని దేనిని అంటారో బహుశా అది మీకు తెలియక పోవచ్చును.

ప్రతి ఒక వ్యక్తి తానే అధిక విజ్ఞాన వంతుడిని అని, మేధావినని లేదా ప్రావీణ్యత గలవాడినని భావించి తన సోదరుడిని చులకన భావంతో చూడువాడు గర్వితుడు. ఎందుకనగా అతడు విజ్ఞానం మరియు వివేకాలకు మూలం అల్లాహ్ అని అర్థం చేసుకోలేదు. కావున తనకుతానే గొప్పగా భావించుకుంటాడు. అలాంటి వాడిని పిచ్చివాడని చేసి, ఎవరినైతే అతడు చులకనగా చూశాడో అతనికి ఇతని కంటే ఎక్కువ విజ్ఞానం, వివేకం, ప్రావీణ్యతలను ప్రసాదించు శక్తి దేవునికి లేదా?. అదే విధముగా తన సంపదను, పేరు ప్రతిష్టలను చూసుకొని తన సోదరుడిని చులకనగా భావించు వాడు కూడ గర్వితుడే. ఎందుకనగా ఈ పేరు ప్రతిష్టలను అల్లాహ్ తాలాయే అతనికి అనుగ్రహించాడని అతడు మరిచిపోయాడు. పైగా అతడు అంధుడు. అతనిపై ఒక్కసారిగా ఏదో ఆపదను తీసుకవచ్చినచో అతడు ఒక్కక్షణంలో అత్యంత అధమ స్థాయి అయినా అస్‌ఫలు స్సాఫిలీన్ కు చేరుకొనునట్లు, ఎవరినైతే ఇతడు చులకన చేసి చూశాడో అతనికి ఇతనికంటే ఎక్కువ సిరి సంపదలను అనుగ్రహించు శక్తి తన దేవునికి ఉన్నదనే విషయం అట్టి వ్యక్తికి తెలియదు. అదే విధముగా తన ఆరోగ్యకరమైన శరీరంను చూసి లేదా తన అందాన్ని చూసుకొని, శక్తి సామర్థ్యములను చూసుకొని మురిసి పోతూ తన సోదరుడిని హేళన మరియు హేవగింపు చేస్తూ తీసిపడేసే విధముగా పిలుస్తూ తన సోదరుడి శారీరక లోపాలను ఇతరులకు తెతియజేస్తూ తిరుగుతుండే వ్యక్తి కూడ గర్వితుడే. అట్టి వ్యక్తిని ఒక్కక్షణంలో అతని సోదరుడి కంటే ఎక్కువ లోపకారిగా చేస్తూ నీచునిగా మార్చునట్టి శక్తి మరియు చాలా కాలంగా హేళన చేయబడు వ్యక్తికి దేవుడు శుభములను కల్పించి అతని శక్తి, సామర్థ్యములు వ్యర్థము గాకుండా కాపాడు శక్తి దేవునికి ఉన్నదనే విషయం అట్టి గర్వితుడికి తెలియదు. ఎందుకనగా దేవుడు కోరునది చేయుగల సమర్థుడు. అదే విధముగా తన బలమును చూసుకొని దుఆలు చేయుటలో నిర్లక్ష్యం వహించు వ్యక్తి కూడ గర్వితుడే అనబడును. ఎందుకనగా అతడు శక్తి, సామర్థ్యముల మూలాధారమును గుర్తించలేదు. తానే సర్వంగా భావించుకుంటాడు. (నుజూలే మసీహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 402).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**యాచించడం మంచిలక్షణం కాదు :-**

(1476) హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకటి రెండు అన్నం ముద్దల కోసం ఒక్కొక్క ఇంటికి తిరిగేవాడు నిజమైన పేదవాడు కాడు. అవసరం ఉన్నకూడ ఇతరులను అడగడానికి సిగ్గుపడుతూ, ప్రజలను అడుగకుండా వారి నుండి దూరముగా ఉండేవాడు నిజమైన పేదవాడు .

(1477) హజ్రత్ ముఆవియా రజియల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ ముఘీరహ్ బిన్ షుఅబ రజికు " మీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి విన్నటు వంటి ఒక హదీస్‌ను తప్పకుండా నాకు వ్రాసి పంపగలరు " అని ఒక లేఖ వ్రాసారు. అందుకు హజ్రత్ ముఘీరహ్ రజి ఇలా వ్రాసి పంపారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా ఇలా విన్నాను. అల్లాహ్ తాలా మూడు విషయాలను అయిష్టపడుతాడు. ఒకటి అనవసర విషయాలను గూర్చి మాట్లాడుకోవడం, రెండవది ధనాన్ని విచ్చల విడిగా ఖర్చు చేయడం, మూడవది పదే పదే ఇతరులను యాచించడం.

(సహీ బుఖారి, సంపుటి 3, కితాబు జ్జకాత్ ప్రచురణ 2008 ఖాదియాన్)

ముసల్మానులందరు తమ పనులన్నింటిని బిస్మిల్లాహ్‌ను పఠించి ప్రారంభించవలెనని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సాంప్రదాయమును ప్రారంభించారు.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు బిస్మిల్లాహ్ ప్రాధాన్యతను గూర్చి తెల్పుచూ ఇలా తెలిపారు:

బిస్మిల్లాహ్ ప్రాధాన్యతపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా శ్రద్ధను కనబర్చారు. ఈ క్రమంలోరు హుజూర్ స ఇలా తెలిపారు. కుల్లు అమ్‌రిన్ జి బాలిన్ లా యుబ్దహు ఫీహి బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమి అఖ్మత ఉ (అర్బయీన్ హాఫిజ్ అబ్దుల్ ఖాదిర్ అన్ అబీహురైరహ్ ఆధారం ద్దురరుల్ మన్‌సూర్)

అనగా ఏదేని ముఖ్యమైన పనిని బిస్మిల్లాహ్ తో ప్రారంభించనిచో ఆ పని అశుభమవుతుంది. ఈ క్రమంలోనే ముసల్మానులందరు తమ పనులన్నింటిని బిస్మిల్లాహ్‌ను పఠించి ప్రారంభించవలెనని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సాంప్రదాయమును ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఒక హదీస్ గలదు. ఉఘ్‌లుఖ్ బాబక వజ్‌కుర్ ఇస్మల్లాహి అజ్జ వ జల్లా ఫ ఇన్న షైయితాన లా యఫతహు బాబన్ ముఘ్‌లఖన్ వత్‌ఫీ మిస్‌బాహక వజ్‌కుర్ ఇస్మిల్లాహి వ ఖమ్మిర్ ఇనాఅక వ లౌ బిఊదీన్ తఅరజు వజ్‌కుర్ ఇస్మల్లాహి వ అవ్‌కి సిఖాఅక వజ్‌కుర్ ఇస్మిల్లాహి అజ్జవజల్లా (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 3, పుట 319).

అనగా మీ తలుపులు మూస్తున్నప్పుడు బిస్మిల్లాహ్ అని చదవండి. అదే విధముగా దీపంను ఆర్పుతున్నప్పుడు, పాత్రలను బోర్లించునప్పుడు, నీటి సంచుల మూతికి కట్టునప్పుడు, మీ భార్యల వద్దకు చేరుకుంటున్నప్పుడు, వజూ చేయుటకు ముందు, భోజనం తినడానికి ముందు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి ముందు, దుస్తువులు ధరించునప్పుడు కూడ బిస్మిలాహ్‌ను పఠించడం ఇతర హదీస్‌ల ద్వారా తెలుస్తున్నది. పవిత్ర ఖుర్ఆన్‌లో హజ్రత్ సులైమాన్ అ లేఖను గూర్చిన ప్రస్తావన గలదు. వారు కూడ తన లేఖను బిస్మిల్లాహ్‌తోనే ప్రారంభించారు. ఈ విషయమై ఇన్నహు మిన్ సులైమాన వ ఇన్నహు బిస్మిల్లాహిర్రహ్మా నిర్రహీం (నమల్ విభాగం 2) అనగా ఈ లేఖ సులైమాన్ వ్రాస్తున్నాడు. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీంతో ప్రారంభిస్తున్నాడు. హజ్రత్ నూహ్ అ ను గూర్చి ప్రస్తావించుతూ పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పడమైనది. వారు పడవలోకి అడుగు పెడుతూ తన మిత్రులతో ఇలా అన్నారు. ఇర్కబూ ఫీహా బిస్మిల్లాహి ముజ్‌రిహా వ ముర్‌సాహా (హూద్:42).

(తఫ్సీరే కబీర్ సంపుటి 1, పుట 14).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# దుఆల ఆమోదం- దైవ ఉనికి నిదర్శనం.

అనువాదము: నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించునప్పుడు నిశ్చయముగా నేను సమీపముననే వుందును. నన్ను పిలుచుచు ప్రార్థించు వాని ప్రార్థనకు నేను సమాధానమిత్తును. కనుక వారు సన్మార్గమునవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలయును. నా యందు విశ్వాసముంచవలయును. (అల్ బఖరహ్ :187)

---

తన ఉనికికి శక్తితో సత్య నిదర్శనమిచ్చును. ఆ అదృశ్య దర్శనమిదే.

---

నేను తప్పక చేయుదునని ఏ విషయమును అనునో ఆ విషయము తప్పక జరుగును. ఇదే దైవ ఉనికి.

తన ఉనికిలో సంపూర్ణమే కాక, ప్రశంసించదగ్గ, సజీవ, సాటి లేని దేవుని ముఖమును చూపుట ప్రపంచముపై పవిత్ర ఖుర్ఆన్ గొప్ప ఉపకారము. ఆ సత్యమైన దేవుడు తన ముఖమును సంపూర్ణ వైభవము, సౌందర్యమును ప్రత్యక్షపరచుటకు ప్రవక్తల నాయకులు, హజ్రత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రపంచములో పంపెను. వారు దైవ లక్షణముల సంపూర్ణ మెరుపు, అందమును తమ ఉనికి దర్పణములో కేంద్రీకరించి ప్రపంచమంతటా వ్యాపింపజేసిరి. ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ లక్షణముల పరిపూర్ణ చిత్రముగా యుండిరని వారి అనుచరులు నిర్మొహమాటంగా అగీకరించిరి.

ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మే, గుర్తించే అనుగ్రహము కల్పించుట మన అహ్మదీయులపై అల్లాహ్ తఆలా ఉపకారము. భవిష్యవాణి మేరకు వారి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ప్రతిరూపము. వారు కూడ దైవ లక్షణములను తమ యజమాని, విధేయతార్హులు సయ్యద్నా ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ అనుసరణలో పూర్తిగా తమ ఉనికిలో ఇమిడించుకొనిరి. ప్రపంచానికి దాని ప్రభావములను కూడ చూపెను. దుఆల ఆమోదము పేరున దైవ ఉనికి సాక్ష్యము గురించి ఇతరుల విషయము అటుంచినచో స్వయముగా ముస్లిములనబడే విద్యావంతులు కూడ ఆధునిక విద్య తళుకు బెళుకుతో ప్రభావితమై దుఆ ఆమోదముల పేరున అల్లాహ్ తఆలా గొప్ప ప్రభావితములను తిరస్కరించిరి. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గొప్ప ఉపకారము ప్రపంచముపై కూడ యున్నది. దైవ ఉనికి సజీవ సాక్ష్యము పేరున ప్రపంచానికి దుఆల ఆమోద తత్వము నేర్పిరి. అలీ ఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు సయ్యద్ అహ్మద్ గారు ఐరోపా నాస్తిక తత్వజ్ఞానులతో ప్రభావితమై దుఆ ఆమోద వాస్తవికత అర్ధములు, భావలమును తిరస్కరించిరి. వారినుద్దేశించి దుఆ తత్వజ్ఞానమును ఇట్లు వివరించిరి.

"దుఆ వాస్తవమేమనగా ఇదొక సత్పురుషుడు, అతని పోషకునిలో ఒక ఆకర్షణీయ బంధము. అనగా మొదట కరుణ దాసున్ని తన వైపు ఆకర్షించును. అనంతరం దాసుని సత్య ప్రయత్నముల ఆకర్షణముల వలన అల్లాహ్ తఆలా అతనికి దగ్గరగును. దుఆ స్థితిలో ఆ బంధము ఒక ప్రత్యేక స్థానమునకు చేరుకొని తన ప్రత్యేక విచిత్రములను కలిగించుకొనును. ఎప్పుడైనా దాసుడు క్లిష్ట స్థితిలో పడినప్పుడు దేవుని వైపు పూర్తి నమ్మకము, పూర్తి ఆశ, పూర్తి ప్రేమ, పూర్తి విశ్వసనీయత, పూర్తి ధైర్యముతో మొకరిల్లును. ఎంతో ఉత్తమ దశలో జాగరూకుడై నిర్లక్ష్య ముసుగులను తొలగించుకుంటూ విశ్వసనీయత మైదానములలో చాలా ముందుకు వచ్చును. ముందట దైవ ఆస్థానము యున్నట్లు చూడును. అతనికి ఎవరు భాగస్వాములు లేరు. అప్పుడు అతని ఆత్మ అతనిపై తల వంచును. అతనిలో పెట్టబడిన ఆకర్షణీయ శక్తి దైవ ఉపకారములను తన వైపు ఆకర్షించును. ఆ దుఆ ప్రభావము బాహ్య కారణములపై వేయును. ఈ ఉద్దేశము పూర్తి అగుటకు అనివార్యమైన కారణములన్నియు ఏర్పడును." (బరకాతుద్దుఆ)

ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆల ఆమోద మహిమ గురించి వారిట్లు ఉపదేశించిరి.

"అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవి వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్ధనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు. --- (ఓ అల్లాహ్! అతనికి శాంతిని, ఆశీస్సులు ప్రసాదించు, వారి సంతానమును అనుగ్రహించు.) దుఆల ప్రభావ నీరు, నిప్పు ప్రభావము కంటే అధికమని నేను స్వంత అనుభవముతో చెప్పుచున్నాను. స్వభావ పరంపరలో దుఆ కంటే గొప్ప ప్రభావము మరొక దానిలో లేదు." (బరకాతుద్దుఆ)

నేను నా ఉపన్యాస ఆరంభములో చదివిన సూక్తిలో దుఆల ఆమోద సూచనతో అల్లాహ్ తఆలా తన ఉనికి సాక్ష్యమును ఇచ్చెను. పవిత్ర ఖుర్ఆన్ కూడ సందేశహరుల దుఆల ఆమోద సంకేతములతో నిండియున్నది. ఈ పరంపర హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం నుండి ప్రారంభమై సయ్యద్నా హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వరకు కొనసాగినది.

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా --- (నేను నిన్ను ఇమామ్ చేయుచున్నాను) అని అన్నప్పుడు --- (నా సంతానములో నుండి కూడ) అనిరి. అల్లాహ్ తఆలా ---(నా వాగ్దానము క్రూరులకు లభించదని) అనెను. అల్లాహ్ తఆలా వారి దుఆలను ఎంత గొప్పగా పూర్తి చేసెననగా వారి సంతానములో వరుసగా సందేశహరుల పరంపరను కొనసాగించెను. తుదకు వారి దుఆల ఫలిత రూపంలో అల్లాహ్ తఆలా మహా గొప్ప సందేశహరుడు సయ్యద్నా హజ్రత్ ఖాతముల్ అన్బియాను --- నకు ప్రతీకగా చేసి పంపెను. దురూద్ షరీఫ్ అను కానుక వారు సమాజానికి ఇచ్చిరి. ఈ దురూద్‌లో ప్రస్తావించిన దుఆ శుభముతో అల్లాహ్ తఆలా ఈ కాలములో వారి నిజమైన ప్రేమికుడు సయ్యద్నా హజ్రత్ మహ్దీ అలైహిస్సలాం, ప్రళయ దినము వరకు కొనసాగు వారి ఖలీఫాల పరంపరను కొనసాగించెను. వారి ద్వారా ప్రపంచములో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచారము, ప్రచురణ కార్యము కఠిన వ్యతిరేకత ఎదురైనను ప్రపంచ నలుమూలలో వ్యాపించుచున్నది. అల్లాహ్ తఆలా తన అవతారులకు, మిత్రులకు వ్యతిరేకులకు విరుద్ధముగా ఎల్లప్పుడు దుఆల ద్వారనే ఆమోదము తెలుపుచు విజయమందించుతాడు. వ్యతిరేకులు ఎల్లప్పుడు విఫలం, అసఫలమగుదురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ ఆమోదము గురించి ఇట్లనిరి.

"దైవ దాసుల స్వీకరణను గుర్తించుటకు దుఆ ఆమోదము ఒక గొప్ప సంకేతమని గుర్తుండవలెను. దుఆ ఆమోదమును మించి మరొక సంకేతము లేదు. దేవుని ఆస్థానములో ఒక దాసునికి గౌరవము, మర్యాద గలదను సాక్ష్యము దుఆ ఆమోదముతోనే నిరూపితమగును. దుఆల ఆమోదము ప్రతి చోట అనివార్యము కాదు. ఎప్పుడో ఒకసారి వైభవోపేతుడైన దేవుడు తన ఇష్టమును కూడ కొనసాగించును. కాని ఆమోదిత గౌరవనీయుల ఒక సంకేతమేమనగా ఇతరుల కంటే అధికముగా వారి దుఆలు ఆమోదించబడునను విషయములో సందేహము లేదు. దుఆల ఆమోద విషయములో ఎవరు వారిని ఎదురించలేరు."

(హఖీఖతుల్ వహీ - రూహానీ ఖజాయిన్ సంపుటి 22 పుట 334)

దుఆ ఆమోదము గురించి కొన్ని విశ్వాస భరిత సంఘటనలను నేనిప్పుడు ప్రస్తావింతును. వీటి ద్వారా సజీవ, సర్వమునకు కారకుడైన అల్లాహ్ తఆలా ఉనికి తెలియును.

అల్లాహ్ తఆలా తన అవతారుల, ప్రవక్తల దుఆలను తరచుగా ఆమోదించునను విషయము విధితమే. అందరి కంటే ఎక్కువ మన యజమాని సయ్యద్నా రసూలె పాక్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ సత్కారము గలదు. కనుక పలు ప్రత్యేక సంఘటనలను ప్రస్తావింతును.

(11వ పేజిలో చదవండి)

# జుమా ప్రసంగము

హ్జ్రత్ ఉమర్ రజి జీవిత చరిత్రను రచించిన ఒక రచయిత అల్లామా షిబ్లీ నుఅమాని హ్జ్రత్ ఉమర్ విజయాలనుగూర్చి, అందుకు దోహదపడిన, సహకరించిన ఆంశాలను గూర్చి ఈ విధముగా వ్రాసారు. కొంత మంది ఎడారి ప్రజలు ఫారిస్ మరియు రోమన్ సామ్రాజ్యాలను ఎలా తలక్రిందులు చేయగలిగారు?.

మరల యురోపియన్ రచయితలు ఈవిధముగా వ్రాసారు: ఇతరుల నుండి ఎలాంటి అభయం లభించని క్రైస్తవులకు చెందిన నస్తూరి తెగవారు కూడ ముసల్మానుల అభయంలోకి చేరి అన్యుల దౌర్జన్యాల నుండి సురక్షితులైనారు. ఈ విధముగా క్రైస్తవ ధర్మానికి చెందిన రెండు ప్రముఖ తెగల సానుభూతి, సహకారం ముసల్మానులకు ఉచితముగా చేజిక్కాయి. మరోవైపు రోమన్ సామ్రాజ్యం కూడ బలహీనముగా మారిపోయింది. దానికి తోడు క్రైస్తవుల మధ్య ఉన్న విభేదాలు కూడ పెరిగిపోయాయి.

హ్జ్రత్ అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ రజి ప్రజలకు చాలా సంక్షిప్తముగా నమాజ్‌ను చదివించారు. వారు నమాజ్‌ను పూర్తి చేసిన తరువాత ఇబ్నే అబ్బాస్‌తో ఓ ఇబ్నే అబ్బాస్ నాపై దాడి చేసింది ఎవరో చూడము అని హ్జ్రత్ ఉమర్ రజి ఆదేశించారు. హ్జ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి కొంత సమయం వరకు చుట్టు చూసి వచ్చారు. ఆపై ముఘీరహ్ బానిస అని సమాధానం ఇచ్చారు.

హ్జ్రత్ ఉమర్ రజిను హిజ్రి 23వ సంవసంత్సరం జుల్ హజ్జా 26వ తేదినదాడి చేసి గాయ పరిచారు. హిజ్రి 24వ సంవత్సరం మొహర్రం ఒకటవ తేదిన ఉదయం వేళ వారిని సమాధి చేశారు. ఉస్మాన్ అఖ్నస్ ఇలా తెలిపారు. జుల్ హజ్జా 26వ తేదిన బుధవారం రోజున మృతి చెందారు, అబూ ముఅషర్ ఇలా తెలిపారు. హ్జ్రత్ ఉమర్ రజి జుల్ హజ్జా 27వ తేదిన అమరుడిని చేశారు.

ఈ రోజు జల్సా సాలాన జర్మనీ కూడ ప్రారంభమవుచున్నది. అల్లాహ్ తాలా అన్ని విధాలుగా ఈ జల్సాను విజయవంతము, శుభప్రదము చేయుగాకా!. అధిక సంఖ్యలో జర్మనీ సభ్యులు ఈ జల్సా నుండి ప్రయోజనం పొందు భాగ్యము లభించుగాకా!. రెండు రోజుల జల్సా. ఇన్షా అల్లాహ్ రేపటి సాయంత్రం వారి ముగింపు కార్యక్రమములో నేను కూడ ప్రసంగిస్తాను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 08 అక్టోబర్ 2021, ( 08 ఇఖా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

హ్జ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలములో సాధించిన విజయాల ప్రస్తావన కొనసాగుతుంది. హ్జ్రత్ ఉమర్ రజి జీవిత చరిత్రను రచించిన ఒక రచయిత అల్లామా షిబ్లీ నుఅమాని హ్జ్రత్ ఉమర్ విజయాలనుగూర్చి, అందుకు దోహదపడిన, సహకరించిన ఆంశాలను గూర్చి ఈ విధముగా వ్రాసారు. కొంత మంది ఎడారి ప్రజలు ఫారిస్ మరియు రోమన్ సామ్రాజ్యాలను ఎలా తలక్రిందులు చేయగలిగారు?.

ప్రపంచ చరిత్రలో ఇదేమైన మినహాయింపుతో కూడిన సంఘటణా?, ఇలా జరుగడానికి గల అసలైన కారణాలేమిటి? ఈ విజయాలను అలేగ్జండర్ మరియు చెంగేజ్ ఖాన్ విజయాలతో పోల్చవచ్చునా? సాధించిన విజయాలలో ఆదేశాలు జారి చేసే ఖలీఫా పాత్ర ఎంత వరకు ఉన్నది? అనే ప్రశ్నలు ఒక చరిత్రకారుని మదిలో వెను వెంటనే తలెత్తుతాయి. కావున ఈ సందర్భములో మేము ఆయా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని భావిస్తున్నాము. కాని దాని కంటే ముందు ఫారూఖ్ రజి సామ్రాజ్య విస్తీర్ణం మరియు నలుదిక్కుల హద్దులను గూర్చి క్లుప్తముగా చెప్పవలసిన అవసరం కూడ ఎంతో ఉన్నది. హ్జ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు జయించిన రాజ్యాల విస్తీర్ణం మొత్తం 22లక్షల 51వేల30 మర్బే మైళ్ళ వరకు విస్తరించి యున్నది. అనగా మక్కా ముకర్రమా నుండి చూసినచో ఉత్తర దిక్కున 1036 మైళ్ళ దూరం, తూర్పు దిక్కున 1027 మైళ్ళ దూరం, దక్షణ దిక్కున 483 మైళ్ళ దూరం వరకు విస్తరించి యున్నది. ఈ విజయాలన్నింటిని ప్రత్యేకించి హ్జ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో జయించిన వి. ఇవన్నియు కేవలం 10 సంవత్సరాల కాలంలోనే జయించడం జరిగింది. ఆ విజయాలను అర్థం చేసుకోవడానికి ఈ చారిత్రకమైన ఆంశాల అవగాహన కూడ చాలా ముఖ్యం. మొదటి ప్రశ్నకు యురోపియన్ రచయితలు ఈ విధముగా సమాధానాలు ఇచ్చారు. ఆ సమయంలో ఫారిస్ మరియు రోమన్‌ల రెండు సామ్రాజ్యాలు తమ వైభవాన్ని కోల్పోయాయి. అత్యంత క్రింది స్థాయి వరకు దిగజారిపోయాయి. సృష్టి ధర్మము ప్రకారం కూడ వారు తమ రాజ్యాధికారమును కోల్పోవలసినవారే. మరల ఇలా వ్రాసారు: ఫారిస్‌లో ఖసుర్ పర్వేజ్ తరువాత రాజరిక వ్యవస్థ పూర్తి చిన్నాభిన్నమైపోయింది. అందుకు కారణం రాజ్యాధికారాన్ని చేపట్టే సమర్థవంతమైన వీరుడు లేకపోవడం. సామంత రాజులు, ఆస్థాన నాయకుల మధ్య కుట్రలు కుతంత్రాలు ప్రారంభమయ్యాయి. ఆ కుట్రల ఫలితముగానే సింహాసంను అధిష్టించు వ్యక్తులు పదే పదే మారుతూ వచ్చారు. ఈ క్రమంలోనే 3 నుండి 4 సంవత్సరాల మధ్య కాలంలో 6 నుండి 7 గురు వ్యక్తులు సింహాసనాన్ని అధిష్ఠించారు, ప్రక్కకు తప్పుకున్నారు. యురోపియన్ చరిత్రకారులు మరో కారణంను కూడ పేర్కొన్నారు. అదేమనగా, నౌషీర్వా అధికారం చేపట్టుటకు కొంత కాలం ముందే మజ్‌దఖియా తెగవారు చాలా బలాన్ని పుంజుకున్నారు. వారు అల్ హోద్ మరియు జన్‌దిఖా తెగలవైపు ఆసక్తి కనబర్చేవారు. ఈ తెగవారి ఆచారవ్యవహారాలు ఈ విధముగా ఉండేవి. ప్రజలలో ఉన్నటు వంటి ఆశలను, భిన్నభావాలను దూరం చేయడానికి సామ్రాజ్యంలోని సిరి సంపదలతో పాటు మహిళలను కూడ ఆస్థిగానే భావించేవారు. అనగా తమ ధర్మమును పవిత్రముగా, స్వచ్ఛముగా మార్చుకునే పేరుతో మహిళలకు ఏ మాత్రం విలువనిచ్చే వారు కాదు. ఇది వారి సిద్ధాంతం. కొందరు దీనిని సామాజిక సాంప్రదాయంగా భావించేవారు. జర్తిషీ ధర్మమును పవిత్రముగా చేసుకోవడమే వారి లక్ష్యము. నౌషీరు వాం ఖడ్గం ద్వారా ఈ ధర్మాన్ని అణిచివేసిన కూడ పూర్తిగా అంతమొందించలేక పోయారు. అందువలన ఇస్లాం ధర్మము ఫారిస్‌లో అడుగు మోపడంతోనే ముసల్మానులు ఇతరుల మతాచారాలు, ధర్మ సిద్ధాంతాలపై ఎలాంటి ఆంక్షలు విధించరు అని ఈ తెగలవారు భావించి ముసల్మానులకు అనుకూలముగా మారిపోయారు. ఇది యురోపియన్ రచయితల అభిప్రాయం.

మరల యురోపియన్ రచయితలు ఈవిధముగా వ్రాసారు: ఇతరుల నుండి ఎలాంటి అభయం లభించని క్రైస్తవులకు చెందిన నస్తూరి తెగవారు కూడ ముసల్మానుల అభయంలోకి చేరి అన్యుల దౌర్జన్యాల నుండి సురక్షితులైనారు. ఈ విధముగా క్రైస్తవ ధర్మానికి చెందిన రెండు ప్రముఖ తెగల సానుభూతి, సహకారం ముసల్మానులకు ఉచితముగా చేజిక్కాయి. మరోవైపు రోమన్ సామ్రాజ్యం కూడ బలహీనముగా మారిపోయింది. దానికి తోడు క్రైస్తవుల మధ్య ఉన్న విభేదాలు కూడ పెరిగిపోయాయి. అప్పటి వరకు ధర్మకర్తలు ప్రభుత్వ విషయాలలో జోక్యం చేసుకునేవారు కావున వారి మధ్యలో తలెత్తిన విభేదాలు మతము వరకే పరిమితం కాలేకపోయాయి. ఈ కారణం

చేత కూడ రాజ్యాధికారం బలహీనమైపోయింది. కాని యరోపియన్‌ల అభిప్రాయాలను, వారి రచనలను ఖండిస్తూ అల్లామా ఇలా పేర్కొన్నారు. వారు పేర్కొన్న విషయాలు, లేదా ఇచ్చిన సమాధానాలు సంఘటనల పరంగా వాస్తవమైనవి. కాని యురోపియన్‌లు వాస్తవాలకు తమ అభిప్రాయాలను ఒక కుట్ర పూరితముగా జోడించి రచనలు చేస్తుంటారు. అల్లామా గారు ఈ విధముగా సమాధానం ఇస్తున్నారు. నిశ్చయముగా ఆ కాలంలో రోమన్ మరియు ఫారిస్‌ల సామ్రాజ్యం బలహీనపడింది. దాని అర్థం బలమైన సామ్రాజ్యాలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యములు అవి కోల్పోయాయి. అంతేగాని ఎలాంటి ఆయుధసామాగ్రి లేని, యుద్ధ నైపుణ్యమే లేని అరబ్ లాంటి వారిని కూడ ఎదుర్కొలేనంత దీన స్థితిలో ఆయా సామ్రాజ్యాలు లేవని కాదు. నిజానికి రోమన్‌లు , పారిసీయులు యుద్ధ విద్యలో ఆరితేరినవారు. యూనానీయులు యుద్ధ విద్యలు, నిబంధనలనుగూర్చి ప్రత్యేకించి ఒక పుస్తకాన్ని వ్రాసారు. నేటి వరకు ఆ పుస్తకం ప్రాచుర్యంలోనే ఉన్నది. రోమన్‌లు చాలా కాలం పాటు ఆ పుస్తకంలో పేర్కొన్న విధముగా అనుసరించసాగారు. అంతేగాకా వారికి ఆధాయం కూడ చాలా ఎక్కువగా ఉండేది. యుద్ధ సామాగ్రి కూడ చాలా పెద్ద మొత్తంలో ఉండేది. క్రొత్త క్రొత్త ఆయుధాలను సమకూర్చుకునే వారు. రకరకాల యుద్ధ సామాగ్రి ఉండేది. సైన్యం కూడ తక్కువేమి ఉండేది కాదు. అన్నింటికన్న ముఖ్యవిషయమేమనగా, వీరు ఇతర దేశాలపై దండయాత్రకు వెళ్ళడం లేదు, తమ రాజ్యంలోనే తమ సైనిక స్థావరాలలో, తమ కోటలలోనే ఉంటూ తమ సామ్రాజ్యాన్ని కాపాడుకోవడమే వీరి పని. ముసల్మానులు ప్రతిదాడులు చేయడానికి కొంత కాలం ముందు వరకు ఎంతో వైభవముగా, ఘనంగా పరిపాలన కొనసాగిస్తున్నా ఖుస్రూ పర్వేజ్ మరియు అతని ఈరాన్ సామ్రాజ్యంపై రోమన్ చక్రవర్తి పూర్తి బలప్రయోగంతో యుద్ధం చేశాడు. అడుగడునా విజయాన్ని సాధించుకుంటూ అస్ఫాన్ వరకు సామ్రాజ్యాన్ని విస్తరించుకున్నాడు. ఈరానీయుల నుండి తమ రాష్ట్రాలను తిరిగి స్వాధీన పర్చుకున్న సిరియా రాజ్యం నుండి ఆయా రాష్ట్రాలను తిరిగి సాధించుకున్నాడు. ఆపై నూతన విధివిధానాలను ఏర్పాటు చేశాడు. ఈరాన్‌ను ఖుస్రూ పర్వేజ్ పరిపాలించినంత కాలం ఈరాన్ సామ్రాజ్యం ఎంతో వైభవముగా ఉండేది. ఖుస్రూ పర్వేజ్ మృతి చెందిన నాటి నుండి ముసల్మానులు ప్రతిదాడులు చేయటానికి మధ్య గల కాలం కేవలం నాలుగు సంవత్సరాలు మాత్రమే. ఇంత తక్కువ సమయంలోనే అంత బలమైన, ఘనమైన ప్రతిష్ట కల్గిన సామ్రాజ్యం ఏ స్థాయి మేరకు బలహీనపడుతుందని భావించవచ్చును. ఆ సింహాసంను అధిష్టించే రాజుల మార్పులు చేర్పుల వలన పరిపాల వ్యవస్థ చిన్నాభిన్నం కావచ్చును. అంతేగాని సామ్రాజ్యపు సిరిసంపదలలో, సైనిక బలగాలలో, ఆయుధ సామాగ్రిలో ఎలాంటి బలహీనత ఏర్పడలేదు. అందుకే యజ్‌దగిర్ద్ సింహాసంను అధిష్టించి ఆస్థానీకులను సంస్కరించు క్రార్యక్రమమును ప్రారంభించగా, వెంటనే వ్యవస్థలన్నియు మరల నూతన ఒరవడిలో వైభవాన్ని సంతరించుకున్నాయి. నిజానికి మజ్‌దఖియా తెగవారు ఈరాన్‌లో ఉన్నప్పటికి చరిత్రను తిరగేసి చూసిన ఎక్కడ కూడ వారి వలన ముసల్మానులకు ఏ సహాయం లభించలేదనే విషయం అర్థమవుతుంది. అదే విధముగా నస్తూరీ తెగ వారి నుండి కూడ ఎలాంటి సహాయ సహకారములు ముసల్మానులకు లభించిన ఆధారాలు లేవు. ఈ నస్తూరి తెగ కూడ క్రైస్తవతెగలలో ఒక తెగ. వీరి సిద్ధాంతం ఏమిటనగా, హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఉనికిలో దైవత్వం, మానవత్వం రెండు విడివిడిగా ఉన్నాయని విశ్వసించుతారు. ఇవియేగాకుండా ఏ యురోపియ్ రచయిత కూడ క్రైస్తవులలో ఉన్నటు వంటి మతపరమైన బేధాలు ఏమిటి? అనే విషయాన్ని విడమర్చి చెప్పలేదు. ఇక అరబ్ పరిస్థితులను చూడండి. ఈజిప్ట్, ఈరాన్, రోమన్ సామ్రాజ్యాలతో యుద్ధం చేస్తున్న ముస్లిం సైనికుల సంఖ్యను మొత్తంగా చూచిన కూడ 1 ఒక లక్షకు చేరుకోదు. ఇక యుద్ధం విషయానికి వచ్చినచో ముసల్మానులు చేసిన మొదటి యుద్ధం యర్మూక్ యుద్ధంలో ముసల్మానులు తాబియా విధానంలో యుద్ధానికి సిద్దమైనారు. తాబియా విధానం అనగా యుద్ధ సమయంలో సేనాధిపతి లేదా చక్రవర్తి సైన్యానికి అధ్యక్షతను వహిస్తూ సైన్యాన్ని క్రమబద్ధీకరిస్తూ సైన్యం మధ్యలో ఉంటాడు. ఈ విధానాన్నే తాబియా అంటారు. రోమన్‌లు ఢాలు, బల్లెము, కవచం, ఈటే, అదే విధముగా ముందుభాగం, వీపు భాగం, రెండు తొడలను కప్పిపుచ్చునట్టి గాజు ఫలకలు, చేతి దస్తాలు, భుజాలపై తొడిగిన ఇనుక తెడుగులు, ఇనుముతో చేయబడిన సాక్సులు. ఇవన్ని ప్రతి ఈరాని సైనికులు యుద్ధ వస్త్రములు. ఇందుకు భిన్నముగా చూసినచో అరబ్‌ల వద్ద కేవలం కవచాలే ఉండేవి, అవి కూడ తోలుతో చేసినవి. ఈరానీ సైనికుల రక్షణ కవచాలన్నియు ఇనుముతో చేయబడినవి. కాని అరబ్‌ల కవచాలన్నియు మందపాటి తోలుతో చేయబడినవి. ఇనుప ఢాలుకు బదులుగా వారు కర్రతో చేసిన ఢాలును ఉపయోగించేవారు. యుద్ధ సామాగ్రిలో గుర్జా, కమంద్‌ల గూర్చి అరబ్‌లకు ఏ మాత్రం తెలియదు. గుర్జా అనగా పైభాగంలో గుడ్రముగా, పెద్దగా ఉండి, క్రింది భాగంలో వెడల్పాగా ఉంటుంది. దీని ద్వారా శత్రుసైనికుల తలపై దాడులు చేస్తారు. కమంద్ అనగా ఉచ్చులాంటిది. అరబ్‌ల వద్ద కేవలం బాణాలు ఉన్నాయి. ఆ బాణాలు కూడ ఎంత చిన్నవిగా, తక్కువగా ఉండేవనగా, ఖాదిసియా యుద్ధంలో ఈరానీయులు మొదటి సారిగా ముసల్మానుల బాణాలను చూసినప్పుడు వాటిని మరో సామాగ్రిగా భావించారు. రచయిత ఈరానీయుల యుద్ధ సామాగ్రిని గూర్చి వివరిస్తూ తెలిపారు. అల్లామా గారు మరల ఈ విధముగా సమాధానం ఇస్తున్నారు. మా దృష్టిలో ఆయా ప్రశ్నలకు సరైన సమాధానమేమనగా, ఆ కాలంలో ముసల్మానులలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్రమశిక్షణ వలన ఉత్సాహం, పట్టుదల, నిలకడ, అచంచల ధైర్యం, ఎంతో గొప్ప సహాసం వంటివి ఉద్భవించాయి. వాటికి హజ్రత్ ఉమర్ రజి ఇంకా పదునుపెట్టారు. పటిష్టం చేశారు.

రోమన్ మరియు ఫారిస్ సామ్రాజ్యాలు బలంగా ఉన్నప్పటికి కూడ ఎదుర్కొలేనంతగా తయారైనారు. వీటికి తోడు మరికొన్ని ఆంశాలు కూడ సహాయముగా నిలిచాయి. అవి విజయాలలో ప్రభావం చూపకున్నా కూడ ప్రభుత్వ ఏర్పాట్లలో తప్పకుండా ప్రభావాన్ని చూపాయి. వాటిలో అన్నిటి కన్న ముఖ్యమైనది ముసల్మానుల ఉత్తమనడవడిక మరియు వారి న్యాసతత్వం. ఏ ప్రాంతాన్ని వారు జయించిన కూడ అక్కడి ప్రజలు వారి నడవడికను, మంచితనాన్ని, నిజాయితిని చూసి ముగ్ధులయ్యేవారు. మతపరమైన భేదాభిప్రాయాలు ఉన్నప్పటికి వారు ఎన్నడు కూడ ముసల్మానుల పతనంను కోరుకునేవారు కాదు. యర్మూక్ యుద్ధానికి ముందు ముసల్మానులు సిరియా జిల్లాల నుండి బయలుదేరినప్పుడు అక్కడి క్రైస్తవులందరు కూడ దేవుడు మరల మిమ్ములను ఈ ప్రాంతాలకు తీసుకవచ్చును గాకా! అని దుఆలు చేసేవారు. యూదులు తౌరాత్‌ను చేతపట్టుకొని మేము ప్రాణాలతో ఉన్నంత కాలం ఖైసర్ మా ప్రాంతాలను ఆధీనపర్చుకోలేడని వాగ్దానాలు చేశారు. ఈజిప్ట్ మరియు సిరియాలో రోమన్‌లు చాలా దౌర్జన్యముగా పరిపాలించేవారు. ఈ కారణం చేతనే రోమన్‌లు తమ అధికారం మరియు సైన్యం ద్వారానే ఆయా ప్రాంతాలను ఆధీనపర్చుకున్నారు. కాని ప్రజల మనస్సులను జయించలేక పోయారు. అందుకే ముసల్మానులు వారి ప్రభుత్వాన్ని కూలగొట్టడం వలన దారులన్ని తెరుచుకున్నాయి, ఏలాంటి ఆటంకాలు లేకుండా పోయాయి. అనగా ప్రజల నుండి ఎలాంటి తిరుగుబాటుచర్యలు ప్రారంభించబడలేదు. కాని ఈరాన్ పరిస్థితులు ఇందుకు కొంచం భిన్నముగా ఉన్నాయి. వారి ప్రభుత్వం క్రింది పెద్ద పెద్ద జిల్లా అధికారులు మరియు రాష్ట్ర పాలకులు సామంతరాజులుగా కొనసాగుచున్నారు. అందుకే వారు రోమన్ సామ్రాజ్యం కోసం కాకుండా తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ముసల్మానులను ఎదరించుటకు ప్రయత్నించారు. ఈ కారణం చేతనే రోమన్ సామ్రాజ్యంను నేలమట్టం చేసిన కూడ ఈ ప్రాంతాలలో అడుగడునా ముసల్మానులపై తిరుగుబాటు కొనసాగింది. అయినా కూడ ప్రాంతీయ సామాన్య ప్రజలు మాత్రం ముసల్మానులకు అనుకూలముగానే ఉండేవారు. ఈ కారణం చేతనే విజయం తరువాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయు విషయంలో ప్రజల నుండి సానుకూలత, సహాయం రెండు లభించేవి. మరొక పెద్ద కారణమేమనగా, ముసల్మానులు ముందుగా సిరియా మరియు ఇరాక్‌లపై ప్రతిదాడులు చేశారు. ఈ రెండు ప్రాంతాలలో అధికముగా అరబ్ ప్రజలే నివసిస్తూ ఉండేవారు. సిరియాలో ఘసాని తెగకు చెందిన వారు దిమష్క్‌ను రాజధానిని చేసుకొని పరిపాలన కొనసాగిస్తున్నారు. పేరుకే వారు ఖైసర్ నాయకత్వంలో పనిచేస్తున్నట్లు చెప్పుకునేవారు. ఇరాక్‌లో లఖిని తెగకు చెందినవారు రాజులుగా పరిపాలన కొనసాగిస్తున్నారు. వీరు కిస్రాకు పన్నులను చెల్లించేవారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న అరబ్‌లు క్రైస్తవులైనందున ఆరంభములో ముసల్మనులను ఎదురించుటకు ప్రయత్నించారు. కాని జాతిపరమైన సంఘీభానం వారిలో కనుమరుగు కాలేదు. ఈ క్రమంలోనే

ఇరాక్‌కు చెందిన పెద్ద పెద్ద పాలకులు అతి త్వరలోనే ఇస్లాంను స్వీకరించారు. ఇస్లాంను స్వీకరించడంతోనే ముసల్మానులకు సహకరించడం ప్రారంభించారు. సిరియాలో కూడ చివరికి అరబ్‌లు ఇస్లాంను స్వీకరించారు. ఆపై రోమన్ సామ్రాజ్యం నుండి స్వతంత్రను పొందారు.

కావున ఇలాంటి చోట అలెగ్జండర్, చెంగేజ్ ఖాన్‌ల పేర్లను ప్రస్తావించడం ఏ మాత్రం సరికాదు. వారు పెద్ద పెద్ద విజయాలను సాధించారనడంలో ఏమాత్రం సందేశం లేదు. కాని ఏ విధముగా సాధించారు?. దౌర్జన్యపూరితముగా, రక్తపాతంను సృష్టిస్తూ జయించారు. చెంగాజ్ ఖాన్‌ను గూర్చి అందరికి తెలుసు. అలెగ్జండర్ వంటి వారి విజయాలను పరిశీలించి చూసినచో అలెగ్జండర్ సిరియాలోని సూర్ నగరాన్ని జయించినప్పుడు ఆ ప్రాంత ప్రజలు ఎంతో విరోచితముగా పోరాడినందున వారందరిని హత్యచేయమని ఆదేశించాడు. అలా ఒక వెయ్యి మంది వీరుల తలలను పనా నగరపు కోటగోడలకు వ్రేలాడదీసారు. అంతేగాకా ఆ నగరానికి చెందిన 30వేల మందిని బానిసలుగా చేసి విక్రయించాడు. అనాధిగా జనజీవనం కొనసాగిస్తున్న, స్వతంత్ర స్వభావం గలవారిని ఎవ్వరిని కూడ వదిలి పెట్టలేదు. అదే విధముగా ఫారిస్ రాజరికంను చూసినచో ఫారిస్‌కు చెందిన అతి పూరాతనమైన ఇస్తక్‌రియా నగరాన్ని జయించినప్పుడు ఆ నగరంలో ఉన్న పురుషులందరిని హతమార్చడం జరిగింది. ఇలాంటి అనేక దయాదాక్షణ్య రహిత కార్యకలాపాలు అతని చరిత్రలో ఎన్నో ఉన్నాయి. అలెగ్జండర్ అంత క్రూరముగా వ్యవహరించాడు. అలాంటప్పుడు ఇస్లామీయ విజయాలతో ఆ విజయాలను ఏ విధముగా పోల్చగలము?. సాధరణముగా దౌర్జన్యము మరియు దుష్టత్వములను అనుసరించడం వలన ప్రభుత్వాలు కూలిపోతాయి. దీని ద్వారా తెలియునదేమనగా దౌర్జన్యానికి జీవితం లేదు. ఈ కారణం చేతనే అలెగ్జండర్ మరియు చెంగాజ్‌ఖాన్‌ల సామ్రాజ్యాలు చాలా కాలం పాటు నిలువలేక పోయాయి. కాని త్వరగా విజయాలను సాధించడం కోసం ఇలాంటి ఎత్తుగడలు పనిచేస్తుంటాయి. వీటి వలన దేశం మొత్తం భయభ్రాంతులకు గురి అవుతుంది. ఈ విధానంలో అధిక సంఖ్యలో ప్రజలు నాశనం చేయబడుతారు కావున మిగిలిన ప్రజలు తిరుగుబాటుకు సహసించరు. ఈ కారణం చేతనే చెంగేజ్‌ఖాన్, భక్త్‌నసీర్, తైమూర్ , నాదిర్షా, వంటి గొప్ప గొప్ప చక్రవర్తులు ఇలాంటి క్రూరత్వానికి పాల్పడ్డారు. కాని హజ్రత్ ఉమర్ రజి విజయాలను చూసినచో ఎక్కడ కూడ చట్టాలను, సాంప్రదాయాలను దాటవేయలేదు.

మనుషులను హత్య చేయించడం ప్రక్కకు పెట్టినచో చివరికి అనవసరముగా చెట్లను నరకడానికి కూడ అనుమతించేవారు కాదు. పిల్లలను, వృద్ధులను తాకేవారు కాదు. కేవలం యుద్ధమైదానంలో తప్ప మరే ఇతర సమయంలో ఎవరిని కూడ హత్య చేయుటకు అనుమతించేవారు కాదు. అనగా యుద్ధంలో శత్రువులను హతమార్చేవారు కాని, యుద్ధం తరువాత మరల శత్రువులను ఏమి అనేవారు కాదు. శత్రువులతో కూడ ఎన్నడు వాగ్దానం భంగం చేయడం గాని, మోసం చేయడం గాని చేసేవారు కాదు. ఒకవేళ శత్రువులు మీతో పోరాడుచున్నచో వారిపై మీరు మోసపూరితముగా దాడి చేయకూడదని, ఎవరి ముక్కునుగాని, చెవులను గాని కోయకూడదు, పిల్లలను హతమార్చకూడదని సేనాధిపతులకు ప్రత్యేకముగా ఆదేశాలు జారి చేసేవారు. ఎవరైన ముందుగా అధికారాన్ని స్వీకరించి తరువాత తిరుగుబాటు చేసిన కూడ వారితో మరల ఒప్పందం చేసుకొని వారిని మన్నించి వేయాలని ఆదేశించేవారు. ఈ క్రమంలోనే సిరియా సరిహద్దు ప్రాంతంలోని అర్బూస్ అనే నగరానికి చెందిన ప్రజలు మూడు సార్లు ఒప్పందాలు చేసుకొని మూడు సార్లు తిరుగబడ్డారు. ఈ నగర సరిహద్దు ప్రాంతం ఆసియా ఖండానికి కూడ అట్టిపెట్టుకొని ఉన్నది. అయినా కూడ వారిని కఠినముగా శిక్షించకుండా కేవలం వారిని ఆ నగరం నుండి వెళ్ళగొట్టారు. అలా వెళ్ళగొట్టినప్పుడు వారి ఆస్థులన్నింటికి ఖరీదు వారికి చెల్లించడం జరిగింది. రూపాయలను చెల్లించారు. అదే విధముగా ఖైబర్‌లో ఉన్నటు వంటి యూదులను వారు చేసిన తప్పిదాల వలన అక్కడి నుండి వెళ్ళగొట్టవలసి వచ్చినప్పుడు వారికి కూడ వారి ఆస్థుల విలువలను చెల్లించడం జరిగింది. పైగా అన్ని జిల్లా అధికారులకు ఖైబర్ యూదులు ఏ ప్రాంతం నుండి వెళ్ళుచున్నా కూడ వారికి తగిన సహాయం చేయమని కూడ ఆదేశాలు జారి చేశారు. ఒకవేళ వారు ఏదేని నగరంలో నివాసం ఉన్నచో వారి నుండి ఒక సంవత్సరం వరకు జిజియాను వసూలు చేయకూడదని కూడ ఆదేశించారు.

మరల వారు ఇలా వ్రాసారు. ఎవరైతే ఫారూకీ యొక్క అద్భుతమైన విజయాలకు సమాధానాలుగా రచనలు చేస్తున్నారో వారు ముందుగా ప్రపంచంలో మరెక్కడైన ఇలాంటి విజేయుడు ఉన్నాడా? చూపాలి. అదే విధముగా ఇంత గొప్ప నిబంధనలను పాటిస్తూ పరిపాలన చేసిన ఆధారాలను కూడ చూపాలి. ఇంతటి కరుణా దృక్పథంతో ఏ చక్రవర్తి ఈ ప్రపంచంలో అన్యుల రాజ్యాలను జయించాడో చూపాలి. ఇవియే గాకా అలెగ్జండర్, చెంగేజ్ ఖాన్‌లు ప్రతి యుద్ధంలో పాల్గొనేవారు. స్వయముగా సైన్యాధ్యక్ష బాధ్యతలను చేపట్టుచూ యుద్ధాలు చేసేవారు. ఫలితముగా సైన్యానికి ఒక అనుభవజ్ఞుడైన సేనాధిపతి లభించడమే గాకుండా సైనికులకు కూడ ధైర్యం లభించేది. వారిలో తమ నాయకుడి కోసం తమను తాము అర్పించుకునే ఉత్సాహం కలిగేది. వీరికి భిన్నముగా చూసినచో హజ్రత్ ఉమర్ రజి తమ ఖిలాఫత్ కాలంలో ఎన్నడు ఏ ఒక్క యుద్ధంలో కూడ పాల్గొనలేదు. సైన్యం నలుచోట్ల యుద్ధం చేస్తున్నది. కేవలం సైన్యం యొక్క బాధ్యతలు దిశానిర్దేశాలు వారు రజి చేసేవారు. అన్నిటికంటే స్పష్టమైన, తెటతెల్లనైన వ్యత్యాసమేమనగా, అలెగ్జండర్ వంటి వారి విజయాలు వేగంగా ప్రయాణించే మబ్బుల వంటివి. ఒక్కసారిగా బలమైన విజయాలు లభించాయి, ఆ తరువాత కనుమరుగైపోయాయి. వారు ఏ ఏ ప్రాంతాలను జయిస్తూ వచ్చారో ఆయా ప్రాంతాలలో ఎలాంటి ప్రభుత్వపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయలేదు. కాని వారికి భిన్నముగా చూసినచో ఫారూఖీ విజయాలు ఒక పరంపరను పోలియున్నాయి. వారు ఆకాలంలో జయించిన ఆయా ప్రాంతాలు నేటి 13 వందల సంవత్సరాల తరువాత కూడ ముసల్మానుల ఆధీనంలోనే ఉన్నాయి. పైగా హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఆయా ప్రాంతాలలో అన్ని రకాల వ్యవస్థలను ఆచరణలోకి తీసుకరావడం జరిగింది.

మరల హజ్రత్ ఉమర్ రజి సాధించిన విజయాలలో వారి ప్రమేయంను గూర్చిన సమాధానంను గూర్చి ఈ విధముగా వ్రాసారు: చివరి ప్రశ్నయొక్క సమాధానం సాధారణ ప్రజల అభిప్రాయాలకు అనుకూలముగా ఉన్నది. విజయాలలో వర్తమాన ఖలీఫా యొక్క ప్రమేయం ఏమియు లేదు. ఆ కాలంలో ఉన్నటు వంటి ఉత్సాహం, పట్టుదల వలనే ఆయా విజయాలు సాధించగలిగారు. ఇది చివరి ప్రశ్న. మరల వారు ఇలా వ్రాసారు: నా దృష్టిలో ఇది సరైనది కాదు. అనగా ఖలీఫా ప్రమేయం లేదని చెప్పడం సరికాదు. హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్‌హు మరియు హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హుల కాలంలో కూడ ఆ ముసల్మానులే ఉన్నారు. కాని ఫలితాలను చూడండి. పట్టుదల, ఉత్సాహం నిజంగా చాలా గొప్ప శక్తులు. కాని ఆ శక్తులు కూడ వాటితో పని తీసుకోగల వ్యక్తి ఉన్నప్పుడు పనికి వస్తాయి. ఆలోచనలు, భావించుకోవలసిన అవసరం ఏమియు లేదు. జరిగిన సంఘటనలే వాటిని గూర్చిన తీర్పునిస్తాయి. విజయ ఘట్టాలను, నాడు నెలకొన్న పరిస్థితులను చూసినచో ఎంతో స్పష్టముగా ఈ విషయం అర్థమవుతుంది. సైన్యం మొత్తం హజ్రత్ ఉమర్ రజి ఆదేశానుసారంగానే నడుచుకునేది. సైనిక వ్యవస్థ మరియు విధానలన్నియు వారి రాజకీయ చాతుర్యం మరియు వ్యూహాలలోనే భాగాలుగా చెప్పుకోవచ్చును. హజ్రత్ ఉమర్ రజి సైన్యాన్ని స్వయముగా క్రమబద్ధీకరించేవారు, సైనిక పటాలములను ఏర్పాటు చేశారు. గుర్రాల రక్షణకు తగు చర్యలు, చలి మరియు వేసవి కాలములలో ఏ విధముగా యుద్ధాలు చేయాలనే విధానాలు. సైనిక కదలికలు, విధానాలు, సైనికుల ఎంపిక విధానాలు, సేనాధిపతులను స్వయంగా ఎంపిక చేయడం. కోటలను బద్దలు కొట్టు ఆయుధసామాగ్రి వంటి ఎన్నో విషయాలను స్వయముగా వారే కనుగొన్నారు. వాటిని ఎంతో విచిత్రముగా, పటిష్టముగా అమలు పరిచారు. ఇది హజ్రత్ ఉమర్ రజి యొక్క ప్రత్యేకత. ఇరాక్ విజయాలలో నిజానికి చూసినచో హజ్రత్ ఉమర్ రజిగారే స్వయముగా సేనాధిపతి బాధ్యతలను చేపట్టారు. సైన్యం మదీనా నుండి బయలు దేరిన క్షణం నుండి వారు ఎక్కడ బస చేయాలి, ఏ ఏ మార్గాలలో ప్రయాణించాలి అనే ప్రతి విషయాన్ని వారే స్వయముగా సూచించేవారు. అందుకు అనుగుణముగా వ్రాతపూర్వకమైన ఆదేశాలను కూడ పంపించేవారు. సైన్యం ఖాదిసియా ప్రాంతసమీపానికి చేరుకున్న తరుణంలో ఆ నగర రూపురేఖల, సరిహద్దుల చిత్రపటములను తెప్పించి వారికి పంపించేవారు. అందుకు అనుగుణముగా సైన్యాన్ని ఏ విధముగా క్రమబద్ధీకరించాలి? ఏ విధముగా యుద్ధం ప్రారంభించాలి? అనే అంశాలలో కూడ మార్గదర్శకాలు చేశారు. నియమించబడిన ప్రతి అధికారి

వారి వారి ప్రత్యేకతల దృష్ట్యా నియమించబడేవారు. తారీఖే తబ్రీలో ఒకవేళ ఇరాక్ విజయాలను గూర్చి క్షుణ్ణముగా పరిశీలించినచో ఒక గొప్ప సేనాధిపతి సుదూర ప్రాంతంలో ఉండి సైన్యంతో యుద్ధం చేయిస్తున్నారని, వారి సూచనలకు అనుగుణముగానే సైనిక కదలికలు జరుగుచున్నాయని మనకు అర్థమవుతుంది. ఈ 10 సంవత్సరాల యుద్ధాలన్నింటిలో అన్నిటి కన్న భయంకరమైన యుద్ధాలు రెండే రెండు యుద్ధాలు. ఒకటి నిహావంద్ యుద్ధం. ఈ యుద్ధంలో ఈరానీయులు ఫారసీ రాష్ట్రాలన్నింటిలో రాయబారులను పంపి దేశమంతట ముసల్మానులకు వ్యతిరేకముగా తిరుగుబాటు చర్యలకు పాల్పడడమే గాకుండా దేశంమొత్తం నుండి లక్షల సంఖ్యలో సైన్యం ముసల్మానులను ఎదుర్కొనడానికి ముందుకు కదలసాగింది. రెండవ యుద్ధం రోమన్ సామ్రాజ్యానికి చెందిన ఖైసర్ చక్రవర్తి దీవుల ప్రజల సహాయంతో హిమస్‌పై మరల దాడి చేయు సందర్భం. ఈ రెండు యుద్ధాలలో కేవలం హజ్రత్ ఉమర్ రజి గారి వ్యూహాలే ఒకవైపు ఎగిసిపడుతూ వస్తున్న తూఫాన్‌ను అణిచివేసి, మరోవైపు శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా చేసి విజయాన్ని సాధించిపెట్టాయి. ఈ ఘటనలన్నింటిని పరిశీలించి చూసిచో ప్రపంచంలో చరిత్రను లిఖించడం ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు హజ్రత్ ఉమర్ రజివంటి న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన పాలనలతో విజయాలను సాధించిన చక్రవర్తి మరొకరు లేరనే వాగ్దానం ఎంతో స్పష్టముగా నిజమని తెలుస్తుంది.

(అల్ ఫారూఖ్, మౌలానా షుబ్లీ నుఅమాని, పుట 170-171, దారుల్ ఇషాఅత్ కరాచి 1991)(ఉర్దూ దాయిరా మాఅరుఫ్ ఇస్లామీయ సంపుటి 20, పుట 529-530, ముజ్‌దఖ్ పదానుసారం, ఉర్దూ విభాగం, పంజాబ్ యునివర్సిటి లాహోర్) ( ఉర్దూ లుఘత్, నస్తూరియత్ పదం, సంపుటి 19, పుట 932, ఉర్దూ లుఘత్ బోర్డు, కరాచి) (ఉర్దూ లుఘత్, తాఅబియా సంపుటి 5, పుట 281-282, ఉర్దూ లుఘత్ బోర్డ్ కరాచి) ( ముఅజముల్ బల్దాన్, సంపుటి 1, పుట 249-250, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్)

విజయాలు కూడ లభించాయి. న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన పాలనకూడ కొనసాగింది.

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజి కొరకు అమరత్వపు దుఆ చేయు విషయంను చూసినచో హుజూర్ (స) వారిని అమరులని గుర్తుచేశారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజి తెల్లటి వస్త్రాలను ధరించడంను చూసి, నీ ఈ వస్త్రాలు క్రొత్తవా? లేక ఉతికినవా? అని అడిగి తెలుసుకున్నారు. హజ్రత్ ఇబ్నే ఉమర్ మరల ఇలా తెలిపారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఏ సమాధానం ఇచ్చారో నాకు తెలియదు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కొరకు ఈ విధముగా దుఆ చేశారు. కొత్త వస్త్రాలను ధరించుము, గౌరవప్రదమైన జీవితాన్ని జీవించుము. ఆపై అమరుల మరణాన్ని పొందుము. హజ్రత్ ఇబ్నే ఉమర్ మరల ఇలా తెలిపారు: నాకు తెలిసి బహుశా హుజూర్ (స) హజ్రత్ ఉమర్ రజితో అల్లాహ్ నీకు ఈ ప్రపంచంలో మరియు పరలోకంలో కన్నులకు చల్లదనాన్ని ప్రసాదించుగాకా! అని కూడ అన్నారు. (ముస్నద్ బిన్ హంబల్, ముసన్నిద్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఖత్తాబ్, సంపుటి 2, పుట 429, హదీస్ 5620, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ 1998).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి ఉహద్ పర్వతాన్ని ఎక్కినారు. ఆ పర్వతము వారితో సహా కదలసాగింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ ఉహద్ నిలకడగా ఉండుము! నీపై ఒక ప్రవక్త, ఒక సత్యవంతుడు, ఇద్దరు అమరులు నిలబడి యున్నారు. (సహి బుఖారికితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 3675)

హజ్రత్ ఉబైబిన్ కఅబ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి మృతి చెందినపుడు ఇస్లామీయ ప్రపంచం ఏడుస్తుందని జిబ్రాయీల్ నాకు తెల్పినాడు. (ముఅజముల్ కబీర్ లిల్ తిబ్రాని, సంపుటి 1, పుట 67-68, కథనము 61, .... దారుల్ అహ్‌యా అత్తారసుల్ అరబి 2002)

హజ్రత్ ఉమర్ రజికు ఉన్నటు వంటి అమరత్వపు ఆకాంక్షను గూర్చి మరొక కథనములో ఈ విధముగా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సతీమణి, విశ్వాసుల తల్లి హజ్రత్ హఫ్సా రజి ఇలా ఉల్లేఖించారు. నేను నా తండ్రి ఇలా దుఆ చేస్తుండగా విన్నాను. అల్లాహుమ్మ అర్జుఖ్‌నీ ఖతలన్ ఫి సబీలిక వ వఫాతన్ ఫి బలది నబియ్యిక అనగా ఓ అల్లాహ్! నాకు నీ మార్గంలో అమరత్వంను ప్రసాదించుము. నాకు నీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నగరములో మరణాన్ని ప్రసాదించుము. మరల వారిట్లు తెలిపారు. ఇదేలా సాధ్యమని నేను నా తండ్రిని అడుగగా, అందుకు వారు ఇన్నల్లాహ్ యఅతి బి అమరిహి అన్నా షాఅ నిశ్చయముగా అల్లాహ్ తాలా తన ఆజ్ఞను ఏ విధముగానైన పూర్తి చేయగలడు. (అత్తఖ్బాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 252, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ 1990)

హజ్రత్ ఉమర్ రజి తమ అమరత్వం కోసం చేసిన దుఆను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి ఎంత గొప్ప దైవ సాన్నిహిత్యం గలవారో చూడండి. ఒకవేళ నా తరువాత ఎవరైన ప్రవక్త అవతరించదలచినచో హజ్రత్ ఉమర్ ప్రవక్తగా అవతరించును అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. ఇక్కడ నా తరువాత అనగా వెంటనే అని అర్థం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఎంతో గౌరవాన్ని కల్పించినట్టి వ్యక్తి, పైగా ఆ కాలపు అవసరాల రీత్య అల్లాహ్ తాలా ఒకవేళ ఎవరినైన అమరత్వపు స్థాయి నుండి పెంచి ప్రవక్తృత్వపు స్థాయికి తీసుకరాదలచుకున్నచో అందుకు అర్హులు హజ్రత్ ఉమర్, అంతేగాకా హజ్రత్ ఉమర్ రజి త్యాగాలను చూసి ఇస్లాం పట్ల తీవ్ర వ్యతిరేకత భావాలు ఉన్న శత్రువులు కూడ ఇంతగొప్ప త్యాగపరుడు, తనను తాను అర్పించుకొనుటకు వెనుకాడని ధీరుడు మానవులలో చాలా తక్కువగా ఉంటారని, ఇస్లాం ప్రగతి పథంలో నడవడానికి కూడ కారణం వారే నని ఎంతో గొప్పగా అంగీకరిస్తుంటారు. అలాంటి ఉమర్ ఈ విధముగా దుఆ చేసేవారు. ఓ అల్లాహ్! నాకు మదీనాలోనే అమరత్వంను ప్రసాదించుము. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుచున్నారు. హజ్రత్ ఉమర్ రజి ఈ దుఆను ఎంతో అభిమానంతో చేశారు. లేనిచో ఈ దుఆ చాలా దుష్ఫలితాను చూపేది. ఈ దుఆ అర్థం ఈ విధముగా ఉంటుంది. ఒక పెద్ద సైన్యం మొత్తం ఇస్లాం సామ్రాజ్యాన్ని జయిస్తూ చివరికి మదీనా వరకు చేరుకొని అక్కడ వారిని అమరుడిని చేయడం. కాని అల్లాహ్ తాలా మనస్సును ఎరుగును. అతడు హజ్రత్ ఉమర్ రజి ఆకాంక్షను నెరవేర్చినాడు. ఆ దుఆలో దాగిఉన్న దుష్ప్రభావాల నుండి మదీనాను కూడ కాపాడినాడు. అతడు మదీనాకు ఒక అవిశ్వాసుడిని పంపించి అతని ద్వారా అమరుడిని చేయించాడు. మొత్తానికి హజ్రత్ ఉమర్ రజి దుఆ ద్వారా తెలియనదమేమనగా, తమ ప్రాణాలను దైవ మార్గంలో అర్పించు భాగ్యము లభించడమే దైవ సాన్నిహిత్యపు చిహ్నముగా హజ్రత్ ఉమర్ రజి భావించేవారు. ఒక జుమా ప్రసంగంలో వారు ఒక వీలునామను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి అహ్మదీయులకు ఇలా తెలిపారు. నేడు ప్రాణాలను కాపాడడమే దైవ సాన్నిహిత్యంగా ప్రజలు భావించుకుంటున్నారు.

(ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 17, పుట 474-475).

మరొక చోట హజ్రత్ ఉమర్ రజి అమరత్వంను గూర్చి మరియు దుఆను గూర్చి తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా అన్నారు: హజ్రత్ ఉమర్‌రజిను గూర్చి ఈ విధముగా వ్రాసి యున్నది. వారు ఎల్లప్పుడు నాకు మదీనాలో మరణం రావాలని, అది కూడ అమరత్వపు మరణం రావాలని దుఆ చేసేవారు.

మరణం ఎంత భయంకరముగా ఉంటుందో చూడండి. మరణ సమయంలో అతి ప్రియమైన వారు కూడ వదిలిపెట్టి వెళ్ళిపోతుంటారు. ప్రజలు మరణానికి ఏ విధముగా భయపడుతుంటారో అనే ఒక కథను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి వినిస్తున్నారు. ఆ భయంకరమైన కథనము ఈ విధముగా గలదు. ఒక మహిళ యొక్క కుమార్తే అనారోగ్యమునకు గురైనది. అందుకు ఆ మహిళ దేవునితో ఓ దేవుడా! నీవు నా కుమార్తేను కాపాడుము, అందుకు బదులుగా నాకు మరణాన్ని ప్రసాదించుము అని దుఆ చేస్తుండేది. తన కుమార్తే పట్ల చాలా ప్రేమాభిమనాలను చూపసాగింది. ఒకరాత్రి అనుకోండా ఆ మహిళ యొక్క ఆవు త్రాడును తెంపుకున్నది. ఆ ఆవు ఒక గిన్నేలో తలను దూర్చగా తల అందులో ఇరికిపోయింది. అందువలన ఆ ఆవు ఎగురుతూ గంతులెస్తూ అటు ఇటు పరుగెత్త సాగింది. తల గిన్నేలో ఇరికిపోవడం వలన

చాలా ఇబ్బందికి గురైంది. రాత్రి వేళ ఆవు తలకు మరొక ఆకారము ఉండడంను చూసి ఆ మహిళ చాలా భయపడింది. చప్పుడుకు ఆ మహిళ కన్నులు తెరిచి చూడగా ఆవు తలకు మరొక ఆకారము ఉండడాన్ని చూసి చాలా భయపడింది. బహుశా తన దుఆ ఆమోదించబడిందని, ఇజ్రాయిల్ తన ప్రాణాలను తీసుకొని వెళ్ళడానికి వచ్చాడని భావించసాగింది. ఆ సమయంలో ఆ మహిళ తనకు తెలియకుండానే ఓ ఇజ్రాయిల్ ! అనారోగ్యముతో ఉన్నది నేను కాదు, అక్కడ పడుకొని ఉన్నది చూడము, ఆమే ప్రాణాలను తీసుకొని వెళ్ళుము అని అన్నది. అనగా కుమార్తే వైపు చూపించింది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. చూడండి ప్రాణాలు ఎంత తీపిగా ఉంటాయో. తమ ప్రాణాలను కాపాడుకోవడానికి మానవులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ముందుగా దుఆ చేస్తుండేది. కాని ఎప్పుడైతే విచిత్ర ఆకారాన్ని చూసిందో, భయభ్రాంతులకు గురైనదో వెంటనే కుమార్తే వైపు చూపుతూ ఆమే ప్రాణాలను తీసుకొని వెళ్ళమన్నది. మరల వారు ఇలా తెలిపారు. ప్రాణాలను కాపాడుకోవడం కోసం ప్రజలు అన్ని రకాలుగా ప్రయత్నిస్తుంటారు. వైద్యం కోసం సర్వం కోల్పోతుంటారు. కాని అనుచరులను చూడుము, వారు తమ ప్రాణాలను దైవ మార్గంలో అర్పించుటకు ఏ విధముగా ఉత్సాహం చూపేవారో. హజ్రత్ ఉమర్ రజి తనకు మదీనాలోనే అమరత్వం ప్రసాదించుమని దుఆ చేసేవారు. హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి దుఆ ఎంత భయంకరముగా ఉన్నదో చూడుము. ఆ దుఆ అర్థమేమనగా శత్రువులు మదీనాపై దాడి చేసి మదీనా వీధులలో హజ్రత్ ఉమర్‌రజిను హత్యచేయాలి. కాని అల్లాహ్ తాలా వారి దుఆను మరొక విధముగా పూర్తి చేశాడు. తనకు తాను ముసల్మానుడిగా ప్రకటించుకునే వ్యక్తి ద్వారా వారు రజి హత్యకు గురైనారు. హత్యచేసినవాడు అవిశ్వాసుడని చెప్పుకుంటున్నారు. కాని కొన్ని కథనాలలో అతడు తనకు తాను ముసల్మానుడిగా పరిచయం చేసుకునేవాడు. మొత్తానికి అతడిని చూసినచో వ్యవహారమంతయు అవిశ్వాసుల వలే ఉండును. కొన్ని సందర్భాలలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజికూడ హత్య చేసినవాడిని అవిశ్వాసుడని, మరొక సందర్భములో ముసల్మానుడని పేర్కొన్నారు. స్వయముగా వారు రజి కూడ ఆ వ్యక్తి ముసల్మానుడా? కాదా? తేల్చుకోలేక పోయారు. కొందరి దృష్టిలో అతడు ముసల్మానుడు కాదు. స్వయముగా వారే వ్రాస్తున్నారు. కొందరి దృష్టిలో హత్యచేసిన వ్యక్తి ముసల్మానుడు కాదు. మొత్తానికి అతడు ఒక బానిస. అతని ద్వారా అల్లాహ్ తాలా హజ్రత్ ఉమర్ రజిను అమరుడిని చేశాడు. కావున మానవుడు స్వయముగా దేనినైతో కోరుకుంటాడో, తాపత్రయపడుతుంటాడో అవి వారికి కష్టముగా అనిపించవు.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 1, పుట 166-167)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విషయాన్ని కూడ ఒక జుమా ప్రసంగంలో తెల్పినారు.

హజ్రత్ ఉమర్ రజి మరణం మరియు అమరత్వంను గూర్చి అనుచరుల స్వప్నాలు. హజ్రత్ అబూ బర్దత్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. హజ్రత్ ఔఫ్ బిన్ మాలిక్ రజి ఒక స్వప్నాన్ని చూశారు. ప్రజలందరు ఒక మైదానంలో ఏకమయ్యారు. వారిలో ఒక వ్యక్తి మాత్రమే మిగిలిన వారందరి కంటే మూడు చేతుల ఎత్తు ఉన్నాడు. అతడు ఎవరు? అని నేను అడిగాను. అందుకు వారు ఉమర్ బిన్ ఖత్తాబ్ అని నాకు తెలపడం జరిగింది. అందుకు నేను మరల వారు ఏ ఏ విశిష్టతల వలన ఇతరుల కంటే మూడు చేతుల ఎత్తులో ఉన్నారు? అని మరల ప్రశ్నించాను. అందుకు నాకు ఈ విధముగా సమాధానం లభించినది. వారిలో మూడు విశిష్టతలు గలవు. వారు అల్లాహ్ విషయంలో ఇతరుల దూషణలను పట్టించుకునేవారు కాదు. వారు అల్లాహ్ మార్గంలో అమరత్వంను పొందుతారు, వారు ఖలీఫాగా ఎన్నుకోబడుతారు. హజ్రత్ ఔఫ్ రజి ఆయా సమాధానాలను విని హజ్రత్ అబూబకర్‌రజికు ఆ స్వప్నంను గూర్చి తెలియజేయడం కోసం వారి రజి వద్దకు వచ్చారు. ఔఫ్ రజి తన స్వప్నాన్ని వినిపించడం కోసం హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వచ్చారు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఉన్నారు. తన స్వప్నంను గూర్చి తెలియజేయగా హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఉమర్ రజిను పిలిపించారు. ఆపై వారికి శుభవార్తను తెల్పుచూ తన స్వప్నాన్ని వినిపించమని ఆదేశించారు. మరల కథకుడు ఇలా తెలిపాడు. తనను ఖలీఫాగా నియమించబడును అని వినగానే హజ్రత్ ఉమర్ రజి ఔఫ్ రజిను కోపగించుకున్నారు, ఆపై వారిని మౌనంగా ఉండమని ఆదేశించారు. ఎందుకనగా ఇది హజ్రత్ అబూబకర్ రజి జీవితంలో జరిగిన సంఘటన. ఆ తరువాత కాలంలో హజ్రత్ ఉమర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత సిరియా పర్యటనకు వెళ్ళారు. వారు రజి అక్కడి ప్రజలను ఉద్దేశిస్తూ ప్రసంగించుచుండగా ప్రజల మధ్యలో వారు రజి ఔఫ్ రజిను చూశారు. అప్పుడు వారు రజి వారిని పిలిపించి, మెంబర్‌పైకి ఎక్కించారు. ఆ తరువాత తన స్వప్నాన్ని వినిపించమని ఆదేశించారు. వారు తన స్వప్నాన్ని వినిపించారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ విషయంలో నేను ఎవరి దూషణలకు భయపడను అనే ఆంశం ఏదైతే ఉన్నదో అల్లాహ్ నిజముగా నన్ను అలా చేయునని నేను ఆశిస్తున్నాను. ఇక నేను ఖలీఫాగా ఎన్నుకోబడు విషయానికి వచ్చినచో నేను ఖలీఫాగా ఎన్నుకోబడ్డాను. కావున అల్లాహ్ తాలా నాకు అప్పగించిన ఈ బాధ్యతను నెరవేర్చుటకు సహకరించమని నేను అల్లాహ్‌నే సహాయంను కోరుకుంటాను. ఒక మిగిలినది నా అమరత్వం. అది ఎలా పూర్తి అవుతుందో నాకు తెలియదు. ఎందుకనగా నేను అరబ్‌లోనే ఉంటున్నాను. నా చుట్టు ప్రక్కల ఉన్నటు ప్రజలతో కూడ నేను పోరాడడం లేదు.మరల ఇలా అన్నారు. ఒకవేళ అల్లాహ్ తాలా కోరుకున్నచో అటి అమరత్వంను కూడ నాకు ప్రసాదించును. అనగా బాహ్యముగా చూసినచో అట్టి పరిస్థితులు కనిపించడం లేదు, కాని అల్లాహ్ తాలా కోరుకున్నచో తప్పకుండా అమరుడిని చేయును.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబూ మూసా అష్రీ రజి ఇలా తెలిపారు. నేను ఒక స్వప్నాన్ని చూశాను. అందులోనే నేను అనేక మార్గాలను ఎంచుకున్నాను. కాని అవన్నియు కనిపించకుండా పోయాయి. కేవలం ఒకే ఒక మార్గంలో నడుస్తూ ఉన్నాను. అలా వెళ్ళుతూ వెళ్ళుతూ ఉండగా చివరిలో ఒక పర్వతం వచ్చింది. ఆ పర్వతంపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలు కూర్చొని ఉన్నారు. హుజూర్ స హజ్రత్ ఉమర్ రజిను సైగలు చేస్తూ తమ వద్దకు పిలుచుకున్నారు. వారు రజి రాగానే నేను వెంటనే ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పలికాను. అల్లాహ్ ప్రమాణం! అమీరుల్ మోమినీన్ మృతి చెందారు. హజ్రత్ అనస్ రజి మరల ఇలా అన్నారు. నేను అబూ మూసా అష్రీతో మీరు ఈ స్వప్నాన్ని హజ్రత్ ఉమర్ రజికు వ్రాసి పంపారా? అని అడిగాను. అందుకు వారు నేను హజ్రత్ ఉమర్ రజికు వారి మరణంను గూర్చి ఎలా తెలుపగలను అని సమాధానం ఇచ్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 252-253, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ లిబ్నాన్ 1990).

సయీద్ బిన్ అబూ హిలాల్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి జుమా రోజున ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా వారు అల్లాహ్‌ను అతని అర్హతల ప్రకారం ప్రశంసించారు. ఆపై ఇలా అన్నారు. ఓ ప్రజలారా! నేను ఒక స్వప్నాన్ని చూశాను. తద్వారా నేను నా మరణ సమయం చాలా దగ్గరిలో ఉన్నదని భావిస్తున్నాను. ఆ స్వప్నంలో ఒక ఎర్రని కోడిపుంజు నన్ను రెండు సార్లు తన ముక్కుతో పొడవడాన్ని చూశాను. కావున నేను నా స్వప్నాని అస్మాబిన్త్ అమీస్‌కు వినిపించగా వారు దానికి ఒక అరబ్బేతర వ్యక్తి నన్ను హత్య చేస్తాడని అర్థాన్ని చెప్పారు. హజ్రత్ ఉమర్ రజి అమరుడైన ఘటన మరియు వారు ఏ రోజున హత్య చేయబడ్డారు?, వారు ఏ రోజున సమాధి చేయబడ్డారు? అనే ఆంశాలను గూర్చి అనేక కథనాలు గలవు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 255, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ లిబ్నాన్ 1990).

హజ్రత్ ఉమర్ రజిపై బుధవారం రోజున దాడి జరిగినట్లు, గురువారం రోజున మృతి చెందినట్లు

తబ్ఖాతే కుబ్రాలో పేర్కొనబడింది. హజ్రత్ ఉమర్ రజిను హిజ్రి 23వ సంవసంత్సరం జుల్ హజ్జా 26వ తేదినదాడి చేసి గాయ పరిచారు. హిజ్రి 24వ సంవత్సరం మొహర్రం ఒకటవ తేదిన ఉదయం వేళ వారిని సమాధి చేశారు. ఉస్మాన్ అఖ్నస్ ఇలా తెలిపారు. జుల్ హజ్జా 26వ తేదిన బుధవారం రోజున మృతి చెందారు, అబూ ముఅషర్ ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి జుల్ హజ్జా 27వ తేదిన అమరుడిని చేశారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 278, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990)( అల్ బదాయత్ వన్నిహాయత్ లి ఇబ్నే కసీర్ సంపుటి 4, పుట 134, ప్రచురణ లిత్తబాఅత్ వ నషర్ వల్ తౌజిఅ వ ల్ ఏలాన్ 1997)

తబ్రీ మరియు ఇబ్నే అసీర్ చరిత్రలలోనే గాకుండా అనేక మంది చరిత్ర కారుల దృష్టిలో హజ్రత్ ఉమర్ రజి హిజ్రి 23వ సంవత్సరం జుల్ హజ్జా 26వ తేదిన గాయపడ్డారు. హిజ్రి24వ సంవత్సరం మొహర్రపు ఒకవ తేదిన మృతి చెందారు. ఆ రోజునే వారిని సమాధి చేశారు. (తబ్రీ సంపుటి 5, పుట 54, ..... దారుల్ ఫికర్ బెహ్రూత్) (అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 448, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (అల్ ఫారూఖ్ షుబ్లీ నుఅమాని పుట 154, ఇదారహ్ ఇస్లామియాత్ 2004).

దాడి జరిగిన సంఘటనను గూర్చి సహి బుఖారిలో ఈ విధముగా గలదు. అమర్ బిన్ మైమూన్ ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను గాయపర్చడానికి కొన్ని రోజుల ముందు నేను వారిని మదీనాలో చూశాను. వారు హుజైఫా బిన్ యామాన్ మరియు ఉస్మాన్ బిన్ హనీఫ్‌ల వద్ద నిలబడి వారిని ఈ విధముగా ప్రశ్నించారు. వర్తమాన ఖలీఫా ఇరాక్ భూముల విషయంలో మీకు అప్పగించిన బాధ్యతలను మీరు ఏ మేరకు నెరవేర్చినారు?. మీరు ఇరువురు అక్కడి ప్రజలపై వారి స్థోమతను మించిన పన్నుల భారాన్ని వేసినట్లు మీకు అనిపిస్తుందా?. అందుకు వారు మేము ఇరువురం వారి స్థోమతకు అనుగుణముగానే పన్నులను విధించాము అని సమాధానం ఇచ్చారు. అనగా పంట నేలలో వారు అందుకు అనుగుణముగా పంటలు పండించుకోగలరని అర్థం. ఈ విషయంలో వారిపై ఎలాంటి భారంను వేయలేదు. మరల హజ్రత్ ఉమర్ రజి వారితో మీరు మరొకసారి ఆలోచించుకోండి, వారి స్థోమతను మించి పన్నులు వేయలేదు కదా? . అందుకు వారు ఇరువురు వేయలేదని సమాధానం ఇచ్చినట్లు కథకుడు తెలిపాడు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఒకవేళ అల్లాహ్ తాలా నాకు ఆరోగ్యాన్ని ప్రసాదించినచో ఇరాక్‌లో ఉన్న వితంతువులు నా తరువాత ఎవరి ముందు చేయి చాచకుండా తగిన ఏర్పాట్లు చేస్తాను అని అన్నారు. మరల కథకుడు ఈ విధముగా తెలిపాడు. అలా సంభాషణలు జరిగిన 4 రోజులకే హజ్రత్ ఉమర్ రజిపై దాడి జరిగింది. మరల కథకుడుఇలా తెలిపాడు. వారు గాయపడిన సమయంలో నేను నిలబడియే ఉన్నాను. వారి మధ్యలో నా మధ్యలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి కాకుండా మరెవరు కూడ లేరు. హజ్రత్ ఉమర్ రజి రెండు వరుసల మధ్యలో నుండి వెళ్ళుచున్నప్పుడు వరుసలను సరిచేసుకోండి అని సూచించేవారు, వరుసలు సరిచేయబడగానే వారు అల్లాహ్ అక్బర్ అని నమాజ్‌ను ప్రారంభించేవారు. కొన్ని సార్లు వారు రజి ఫజర్ నమాజ్ యొక్క మొదటి రకాత్‌లో యూసూఫ్ లేదా నహల్ లేదా అంతే పెద్దదైయిన మరొక సూరహ్‌ను పఠించేవారు. తద్వారా ప్రజలు ఏకమవుతారని భావించేవారు. వారు అల్లాహ్ అక్బర్ అని పలికిన కొద్ది సమయంలోనే నేను హత్యకు గురయ్యాను, నన్ను కుక్క కరిచింది అని పలుకుచుండగా నేను విన్నాను. ఆ అరబ్బేతరుడు హజ్రత్ ఉమర్ రజిపై రెండు వైపుల పదును ఉన్నటు వంటి చురకత్తితో దాడి చేసి వేగంగా పారిపోయాడు. అలా అతడు పారిపోతూ పారిపోతూ అడ్డువచ్చిన వారందరిని గాయపరుస్తూనే ఉన్నాడు. అనగా అతడిని పట్టుకోవడానికి ప్రయత్నించిన వారిపై కూడ ఆ దుష్టుడు దాడి చేసి వారిని కూడ గాయపర్చేవాడు. అలా అతడు 13 మందిని గాయపర్చగా వారిలో 7గురు వ్యక్తులు మృతి చెందారు.


ముసల్మానులలో ఒక వ్యక్తి ఆ దుష్టుడిని చూసి అతనిపైకి తన కోటును కాని బుఖారిలో బర్నస్ అనే పదాన్ని ఉచ్చరించడం జరిగింది మొత్తానికి దానిని విసిరాడు. బర్నస్ అనగా తల నుండి కాళ్ళ వరకు పూర్తిగా కప్పివేసే ఒక పెద్ద చొక్కా. పొడుగాటి చొక్కా, తలను కప్పిపుచ్చడానికి టోపిని పోలి ఉంటుంది. కోటుకు అతుక్కొనియే ఉంటుంది. ఆ దుష్టుడు తాను పట్టుబడ్డానని గ్రహించుకోగానే తన మెడను కోసుకున్నాడు. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ చేతిని పట్టుకొని ముందుకు నెట్టారు. కథకుడు మరల ఇలా తెలిపాడు. నేను చూసిన ఘటనను హజ్రత్ ఉమర్ రజికు సమీపంలో ఉన్నవారు కూడ చూశారు. కాని మస్జిద్‌కు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి వారు మాత్రం ఏమియు చూడలేదు. కేవలం హజ్రత్ ఉమర్ రజి అరుపులను విన్నారు. వారు సుబ్‌హానల్లాహ్ సుబ్‌హానల్లాహ్ అని పలుకుచుండగా, హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ రజి ప్రజలకు చాలా సంక్షిప్తముగా నమాజ్‌ను చదివించారు. వారు నమాజ్‌ను పూర్తి చేసిన తరువాత ఇబ్నే అబ్బాస్‌తో ఓ ఇబ్నే అబ్బాస్ నాపై దాడి చేసింది ఎవరో చూడము అని హజ్రత్ ఉమర్ రజి ఆదేశించారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి కొంత సమయం వరకు చుట్టు చూసి వచ్చారు. ఆపై ముఘీరహ్ బానిస అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ అప్పుడు ఇలా అన్నారు. పనులు నేర్పిస్తాను అని వచ్చిన అతడేనా? అని అడిగారు. అందుకు హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు మరల హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ అతనిని నాశనం చేయుగాకా!. నేను అతనితో మంచిగా వ్యవహరించమని ఆదేశించాను.

అల్లాహ్‌కు చాలా కృతజ్ఞతలు. నా మరణాన్ని ముసల్మానుడి చేతిలో కాకుండా ముష్రికేతరుడి చేతిలో నిర్ణయించాడు. ఇక్కడ కూడ అతడు ముసల్మానుడు కాదని తెలుస్తుంది. ఆపై ఇలా అన్నారు. ఓ ఇబ్నే అబ్బాస్! నీవు మరియు నీ తండ్రి ఇరువురు ఇలాంటి అరబ్బేతర బానిసలు మదీనాలో అధికముగా ఉండాలని కోరుకున్నారు కదా!. హజ్రత్ అబ్బాస్ రజి వద్ద అధిక సంఖ్యలో బానిసలు ఉండేవారు. అందుకు హజ్రత్ ఇబ్నే అబ్బాస్ ఇలా అన్నారు. ఒకవేళ మీరు అనుమతించినచో వారందరిని పంపించివేయుదును. అనగా ఒకవేళ అనుమతించినచో మదీనాలో ఉన్నటు వంటి బానసలందరిని హతమార్చుదును. అందుకు హజ్రత్ ఉమర్ రజి అలాచేయడం సరికాదు, ఎందుకనగా వారు మీ భాషలో మాట్లాడడం నేర్చుకున్నారు. పైగా మీ ఖిబ్లా వైపు వారు ముఖాన్ని త్రిప్పుచూ నమాజ్ చదువుతున్నారు. మీ వలే హజ్ కూడ చేస్తున్నారు కదా అని సమాధానం ఇచ్చారు. బానిసలలో కూడ అనేక మంది ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత మేము వారిని అనగా హజ్రత్ ఉమర్ రజిను ఎత్తుకొని వారి ఇంటికి తీసుకవెళ్ళాము. మేము కూడ వారితో పాటు వారి ఇంట్లోకి కూడ వెళ్ళాము. ఆ రోజు ఎంత భయంకరమైన రోజు అనగా అంతకు ముందు ఎన్నడు కూడ ముసల్మానులపై ఇలాంటి రోజు రాలేదని పించింది. కొందరు ఏమి కాదు త్వరగా స్వస్థత పొందుతారు అని మరికొందరు మాత్రం వారు ప్రాణాలతో ఉండడం చాలా కష్టం అని అనేవారు. మొత్తానికి వారి వద్దకు నబీజ్ అనే ఔషదాన్ని తీసుకవచ్చారు. వారు రజి దానిని త్రాగగా అది వారి కడుపులో నుండి బయటికి వెళ్ళిపోయింది. ఆ తరువాత వారి వద్దకు పాలు తీసుకరాగా వారు వాటిని కూడ త్రాగారు. కాని అవి కూడ బయటికి వెళ్ళిపోయాయి. అప్పుడు ప్రజలు ఇక వారు మరణిస్తారని నిర్ధారించుకున్నారు. ఉమర్ బిన్ మైమూన్ ఇలా తెలిపారు. మేము వారిని పరామర్శించడానికి వెళ్ళాము. మాతో పాటు మరికొందరు వ్యక్తులు కూడ వచ్చారు. అందరు వారిని పొగడసాగారు. అంతలోనే ఒక నవయువకుడు వచ్చి ఓ అమీరుల్ మోమినీన్! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులైనందున మరియు ఆరంభ కాలంలో ఇస్లాంను స్వీకరించినందున అల్లాహ్ తాలా మీకు అనుగ్రహించిన శుభవార్తపట్ల హర్షంను వ్యక్తం చేయండి. ఆ శుభవార్త మీకు కూడ తెలును. ఆ తరువాత మీరు ఖలీఫాగా నియమించబడ్డారు, ప్రజలను న్యాయబద్ధముగా పరిపాలించారు. నేడు వీరమరణం పొందుతున్నారు అని అన్నాడు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. నా ఆకాంక్ష ఏమిటనగా ఇవన్నియు సమానంగా సరి సమానంగానే ఉండాలి. నేను ఏ కారణం చేత పట్టుబడకూడదు, నేను చేసిన వాటికి పుణ్యఫలాలు అవసరం లేదు. ఆ సమాధానం విన్న తరువాత ఆ యువకుడు వెనుదిరిగి వెళ్ళుచుండగా అతడి లుంగీ జారి నేలకు తాకసాగింది. ఆ దృశ్యాన్ని చూసిన హజ్రత్ ఉమర్ రజి ఆ యువకుడిని నా వద్దకు తీసుకరండి అని ఆదేశించారు. ఆ తరువాత ఆ యువకునితో ఇలా అన్నారు. ఓ నా సోదరుడి కుమారుడా! నీవు నీ లుంగీని పైకి కట్టుకొని నడువుము. తద్వారా నీ వస్త్రాలు చాలా కాలం వరకు బాగుంటాయి. నేలకు తగలకపోవడం వలన తొందరగా చినిగిపోవు. పైగా ఇలా

వ్యవహరించడం వలన అల్లాహ్ దృష్టిలో నీవు ధార్మికగల వాడిగా లిఖించబడుదువు అని తెలిపారు. కొన్ని సందర్భాలలో ఇలా ధరించడం వలన గర్వము కూడ వస్తుంది. కొందరు ధనవంతులము అని తెలియజేయడానికి ఇలాంటి దుస్తువులు ధరిస్తుంటారు. కావున గర్వం కల్గకుండా ఉండడమే ధార్మికత.

మరల అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ తో నాకు ఎంత అప్పు ఉన్నదో చూడుము అని హ్రజత్ ఉమర్ రజి అన్నారు. అందుకు వారు లెక్కలు వేయగా సుమారుగా 86వేల దిర్హములు అప్పు ఉన్నట్లుగా తేలింది. హ్రజత్ ఉమర్ రజి మరల ఇలా అన్నారు. ఒకవేళ నా ఆస్థిని విక్రయించగా ఈ అప్పు తీరినచో పర్వాలేదు. కాని ఒకవేళ తీరనిచో బనూ అద్దీ బిన్ కాఅబ్ వారిని సహాయం కోరండి. ఒకవేళ వారి నుండి కూడ సహకారం అందనిచో ఖురైష్‌లనుండి సహాయంను కోరండి. వీరిని కాకుండా మరెవరిని కూడ సహాయం అడుగకండి. ఈ అప్పును నా తరుపున తీర్చండి అని అన్నారు. ఆ తరువాత మీరు విశ్వాసులకు తల్లి అయినా హ్రజత్ ఆయిషా రజి వద్దకు చేరుకొని ఉమర్ సలాంలు తెల్పుచున్నాడని వారికి తెలియజేయండి. ఆ సమయంలో మీరు నన్ను అమీరుల్ మోమినీన్ అని పలుకకండి. ఎందుకనగా నేను ప్రస్తుతం విశ్వాసులకు నాయకత్వం వహించడం లేదు. అంతేగాకా ఉమర్ బిన్ ఖత్తాబ్ తమ ఇరువురు మిత్రులతో సమాధి కావాలని కోరుకుంటున్నారు అని నా తరుపున విన్నవించండి అని అన్నారు.

బుఖారి విశ్లేషణ అయినా ఉమ్దతుల్ ఖారిలో ఈ విధముగా పేర్కొనబడింది. హ్రజత్ ఉమర్ రజికు ఇక మరణం తప్పదని తెలిసిన తరువాత ఈ విధమైన పదాలను ఉచ్చరించారు. అమీరుల్ మోమినీన్ అని పలుకడం వలన భయపడకూడదని హ్రజత్ ఆయిషా రజికు కూడ సంకేతముగా తెల్పడం జరిగింది. ఈ క్రమంలోనే అబ్దుల్లాహ్ సలాంలు తెలిపాడు. లోనికి రావడానికి అనుమతిని కోరాడు. అప్పుడు వారు ఇంట్లోకి వెళ్ళి చూడగా వారు ఏడుస్తు కూర్చున్నారు. అప్పుడు అబ్దుల్లాహ్ వారితో ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి మీకు సలాంలు తెల్పుచున్నారు. తన ఇరువురు మిత్రులతో సమాధి కావడానికి మీతో అనుమతిని కోరుకుంటున్నారు. అందుకు హ్రజత్ ఆయిషా రజి నేను ఆ చోటను నా కోసం ప్రత్యేకించుకున్నాను. కాని నేడు నేను నా వ్యక్తిత్వంపై వారికి ప్రాధాన్యతను ఇస్తున్నాను అని అన్నారు. హ్రజత్ అబ్దుల్లాహ్ తిరిగి వెళ్ళితిరిగి ఉమర్ రజి వద్దకు చేరుకోగా, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ వచ్చాడు అని హ్రజత్ ఉమర్ రజికు తెలుపగా వారు రజి నన్ను లేపి కూర్చోబెట్టండి అని అన్నారు. అప్పుడు ఒక వ్యక్తి వారిని లేపి కూర్చోబెట్టారు. ఏమి సమాచారం తీసుకవచ్చావు అని హ్రజత్ ఉమర్ రజి అడుగగా, అందుకు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఓ అమీరుల్ మోమినీన్ మీరు కోరుకున్నట్లుగానే అనుమతి లభించినది అని సమాధానం ఇచ్చారు. హ్రజత్ ఆయిషా రజి అనుమతినిచ్చారు అని తెలుపగా అందుకు వారు రజి అల్ హందులిల్లాహ్ అని పలికారు. ఇంతకు మించి నాకు మరేలాంటి చింతన లేకుండెను. నేను మృతి చెందినప్పుడు నన్ను అక్కడికి తీసుకవెళ్ళండి. ముందుగా సలాంలు తెలుపండి. ఉమర్ బిన్ ఖత్తాబ్ అనుమతి కోరుచున్నాడు అని విన్నవించుకోండి. ఒకవేళ మరల వారు నాకు అనుమతి నిచ్చినచో అప్పుడు నన్ను ఆ గదిలోకి తీసుకవెళ్ళి సమాధి చేయండి, ఒకవేళ వారు నాకు అనుమతినివ్వనిచో నన్ను ముసల్మానులను సమాధి చేయునట్టి ప్రాంతంలో సమాధి చేయండి అని తెలిపారు. విశ్వాసులు తల్లులు హ్రజత్ హఫ్సా వచ్చారు, ఇతర మహిళలు కూడ వారితో వచ్చారు. మేము వారిని చూసి అక్కడి నుండి బయటికి వచ్చాము. కాని హఫ్సా రజి మాత్రం వారి వద్దకు చేరుకొని కొంత సేపు ఏడ్చారు. ఆ తరువాత మరి కొందరు పురుషులు లోనికి రావడానికి అనుమతిని కోరగా వారు ఇంట్లోకి వెళ్ళిపోయారు. వారు ఇంట్లో కూడ ఏడుస్తుండగా మేము విన్నాము. ఆ సమయంలో కొందరు వ్యక్తులు ఓ అమీరుల్ మోమినీన్ ఎవరో ఒకరిని ఖలీఫాగా నియమిస్తున్నట్లుగా మీరు వసియ్యత్ చేయండి అని వారు కోరుకున్నారు. అందుకు హ్రజత్ ఉమర్ రజి నేను ఖిలాఫత్ కోసం ఈ క్రింది వ్యక్తులను అర్హులుగా భావిస్తున్నాను. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి పట్ల సంతృప్తిని వ్యక్త పరుస్తూనే మృతి చెందారు. ఆ తరువాత వారు రజి హ్రజత్ అలీ రజి, హ్రజత్ ఉస్మాన్ రజి, హ్రజత్ జుబైర్ రజి, హ్రజత్ తల్హా రజి, హ్రజత్ సఅద్ రజి, హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ పేర్లను ప్రస్తావించారు. ఆపై అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ కూడ మీతో పాటు ఎన్నికలలో ఉంటాడు, కాని అతనికి ఖిలాఫత్ వ్యవహారంలో ఎలాంటి ప్రమేయం ఉండదు అని తేల్చిచెప్పారు. ఒకవేళ ఖిలాఫత్ సఅద్‌కు లభించినచో వారే ఖలీఫాగా కొనసాగుతారు. అలా కానిచో మీలో నుండి ఎవరు ఖలీఫాగా ఎన్నుకోబడిన కూడ వారు సఅద్ రజితో సహాయ సహకారాలను తీసుకోండి. ఎందుకనగా వారు పనిచేయడం లేదని గాని, లేదా వారు న్యాసంను పాటించలేదని కాని నేను వారిని పదవి నుండి తప్పించలేదు. మరల ఇలా అన్నారు. నా తరువాత ఖిలాపత్ బాధ్యతలు చేపట్టు వారికి నేను తెలియజేయునదేమనగా ముహాజిర్లతో చాలా బాగుగా వ్యవహరించండి, వారి హక్కులు వారికి అందేలా చూడండి. వారిని గౌరవమర్యాధలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడండి. అదే విధముగా అన్సార్‌లతో కూడ మంచిగా వ్యవహరించండి. అనాధిగా మదీనాలో ఉంటూ, ముహాజిర్లు రాకముందే ఇస్లాంను స్వీకరించి, సత్కార్యములను చేయువారిని ఆదరించండి. వారిలో ఎవరి నుండైన తప్పులు దొర్లినచో వారిని మన్నించి వేయండి. ఈ నగర ప్రజలందరితో మంచిగా వ్యవహరించాలని నేను మీకు పదే పదే తెల్పుచున్నాను. ఎందుకనగా వారు ఇస్లాంకు వెన్నుముక లాంటి వారు. సంపదను సమకూర్చువారు, శత్రువులను ముక్కలు ముక్కలు చేయువారు, వారి అవసరాలు తీరగా మిగిలిన దానిలో నుండే వారి అనుమతి మేరకే వారి నుండి సేకరించండి. అదే విధముగా గ్రామీణ అరబ్బుల మంచి చెడులు కూడ తప్పకుండా చూసుకోండి. ఎందుకనగా వారు అరబ్బులకు మూలం. ఇస్లాంకు కేంద్ర బింధువులాంటి వారు. వారిలో అధిక సంపద గలవారి నుండే సేకరించండి. సేకరించిన దానిని వారిలోని పేదవారికే ఖర్చు చేయండి. వారిని నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగిస్తున్నాను. వారితో చేసిన వాగ్దానాలను వారి పక్షంలో నెరవేర్చండి. వారిని రక్షించుటకు యుద్ధం చేయవలసి వచ్చినను యుద్ధం చేయండి. వారి శక్తిని మించి వారిపై భారాన్ని మోపకండి అని తెలిపారు. హ్రజత్ ఉమర్ రజి మృతిచెందిన తరువాత వారిని తీసుకొని కాలినడకన బయలుదేరినారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి హ్రజత్ ఆయిషా రజికు ముందుగా సలాంలు తెలిపారు. ఆపై ఉమర్ బిన్ ఖత్తాబ్ అనుమతిని కోరుచున్నాడు అని విన్నవించు కున్నారు. అందుకు వారు రజి ఉమర్‌రజిను లోనికి తీసుకరండి అని అనుమతి నిచ్చారు. కావున వారిని లోనికి తీసుకవెళ్ళారు. ఆ తరువాత వారిని వారి ఇరువురి మిత్రుల ప్రక్కకు సమాధి చేశారు. వారిని సమాధి చేసిన తరువాత హ్రజత్ ఉమర్ రజి ప్రస్తావించిన పేర్లుగలవారు ఖలీఫాను ఎన్నుకోవడం కోసం ఏకమయ్యారు. ఆ తరువాత ఎన్నికల ప్రక్రియా పూర్తి గావించబడింది. (సహి బుఖారి కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం..హదీస్ 3700)(ఉమ్దతుల్ ఖారి షరఅ బుఖారి సంపుటి 16, పుట 292, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)(లుఘతుల్ హదీస్ సంపుటి 1, పుట 137, బర్నస్ ప్రచురణ నుఅమాని కుతుబ్ ఖానా లాహొూర్ 2005).


J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ ప్రస్తావించబడుతుంది. ఈ రోజు జల్సా సాలాన జర్మనీ కూడ ప్రారంభమవుచున్నది. అల్లాహ్ తాలా అన్ని విధాలుగా ఈ జల్సాను విజయవంతము, శుభప్రదము చేయుగాకా!. అధిక సంఖ్యలో జర్మనీ సభ్యులు ఈ జల్సా నుండి ప్రయోజనం పొందు భాగ్యము లభించుగాకా!. రెండు రోజుల జల్సా. ఇన్షా అల్లాహ్ రేపటి సాయంత్రం వారి ముగింపు కార్యక్రమములో నేను కూడ ప్రసంగిస్తాను. ఆ ప్రసంగాన్ని ఎంటిఏ ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో చూపించబడును. ఇక్కడి కాలమానం ప్రకారం సుమారు 3:30 ని॥ ప్రారంభమగును. ఈ రోజు నుండి ప్రారంభమవుచున్న జల్సా కార్యక్రమాలన్నియు జర్మనీయుల కొరకు ప్రత్యక్ష ప్రసారాల ద్వారా చూపించడం జరుగుతుంది. జర్మనీయులు వారి వారి ప్రాంతాలలో నుండి వీక్షిస్తూ కూడ అధిక ప్రయోజనాలను పొందవచ్చును.

నమాజ్ తరువాత నేను ఇద్దరు పరోక్ష జనాజ నమాజ్‌లను చదివిస్తాను. మొదటి జనాజ ఖమరొద్దీన్ ముబల్లిఘ్ సిల్‌సిలా ఇండోనేషియా గారిది. వీరు కొన్ని రోజుల క్రితం 65 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. 1972లో వీరు 15 సంవత్సరాల వయస్సులో ఉండగా బైఅత్ చేశారు. ప్రాథమిక విద్యాభ్యాసం తరువాత వారు తమ జీవితాన్ని జమాఅత్ సేవల కోసం అంకితం చేశారు. ఆ తరువాత వీరు ధార్మిక విద్యాభ్యాసం కోసం పాకిస్తాన్‌కు వెళ్ళిపోయారు. జూన్ 30 1986లో షాహిద్ డిగ్రిని పొందారు. జులై 1986లో వారిని ముబల్లిఘ్‌గా నియామకం చేశారు. ఎంతో మధురమైన స్వరంతో తీయదనంతో పవిత్ర ఖుర్ఆన్ పారాయణం చేసేవారు. ఎంతో స్వచ్ఛమైన వ్యక్తిత్వం గలవారు. ఉత్సాహవంతులైన ధార్మిక సేవకులు. 35 సంవత్సరాలుగా వీరు ధార్మిక సేవలందించారు. వారి శ్రీమతి ఇలా వ్రాసారు: వారు నాతో ఎల్లప్పుడు నీవు కేవలం ఒక ముబల్లిఘ్ భార్యవే కాదు, జమాఅత్ సేవాకార్యక్రమాలలో కూడ ముందుండాలి అని ప్రోత్సహించేవారు. వారికి ఖిలాఫత్ పట్ల ఉన్న అభిమానం , ఆప్యాయతలను గూర్చి ఈ విధముగా వ్రాసారు. వారు చాలా అధికముగా ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానాలను కల్గియుండేవారు. చిన్నపిల్లలతో, పెద్దలతో చాలా మర్యాద పూర్వకముగా వ్యవహరించేవారు. ఏ జమాఅత్ సభ్యుడితో మాట్లాడినా కూడ ఎల్లప్పుడు జమాఅత్ పట్ల వినయం, విధేయతలను ప్రదర్శించాలని సూచించేవారు. ఎక్కువలో ఎక్కువగా జమాఅత్‌కు సేవ చేయాలని ప్రోత్సహించేవారు. ఎప్పుడు అహ్మదీయేతరులను కలిసినా కూడ వారికి జమాఅత్ సందేశాన్ని అందించేవారు. ఎంతో ప్రేమగా, మనస్ఫూర్తిగా వారితో సంభాషించేవారు. ఇతరులు కూడ వారి పట్ల హర్షంను వ్యక్త పరిచేవారు. అనారోగ్య కాలంలో కూడ ఫజర్ కంటే 2 గంటల ముందే నిద్రలేచి తహజ్జుద్ చదివేవారు. ఖుర్ఆన్ పారయణం చేసేవారు. వారికి ఆరోగ్యం సహకరించినంత కాలం నడిచే మస్జిద్‌కు వెళ్ళేవారు. వారి కుమారుడు కూడ మురబ్బీ సిల్‌సిలా. జామిఅ అహ్మదియ్య ఇండోనేషియాలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు. ఉమర్ ఫారూఖ్ గారు ఇలా వ్రాసారు. ఇంట్లో బయటికి తిరుగుచున్నప్పుడు కూడ ఖుర్ఆన్ యొక్క ఏదో ఒక అధ్యాయాన్ని పారయణం చేసేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలను అనువాధించడం, పున పరిశీలన చేయడం వంటి పనులు కూడ వారు చేశారు. వారు అనువాదం చేస్తున్న సమయంలో ఖసీదాను ఎక్కువగా చదివేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాక్యములను, సంఘటనలను వినిపించునప్పుడు కంటి నుండి కన్నీరు వచ్చేది. వారు ఇలా తెలిపారు. ఎక్కువగా అహ్మదీయులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను , బాధనలు, త్యాగాలను గూర్చి చెప్పేవారు. అప్పుడప్పుడు వారు ఏ విధముగా సమస్యలను ఎదుర్కొన్నారు అని తమ స్వీయ అనుభవాలను కూడ తెలిపేవారు.

| | |
|---|---|
| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | **ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171).** |

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

వారి చిన్న కుమారుడు జఫరుల్లాహ్ ఖాన్ గారు ఇలా తెలిపారు: వారు ఎంతో ధైర్యవంతులు. ఉత్సాహం గలవారు. ధైర్యగలవారు. సాధారణ జీవితాన్ని జీవించేవారు. ఎల్లప్పుడు పొదుపు పాటించేవారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా!, వారి స్థాయి అంతస్థులను పెంచుగాకా!,

రెండవ జనాజ నమాజ్ సబిహా హారూన్ గారిది. వీరు సుల్తాన్ హారున్ ఖాన్ గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితం 73 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

సబీహా హారూన్ గారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి తండ్రి ద్వారా చేరుకున్నది. వారి తండ్రి గారు స్వయముగా అహ్మదియ్యత్‌ను గూర్చి తెలుసుకొని 18 సంవత్సరాల వయస్సులో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి బైఅత్ చేశారు. ఆ తరువాత వారి తాతా గారు కూడ వీరి తండ్రి గారు బైఅత్ చేసిన తరువాత బైఅత్ చేశారు. అల్లాహ్ తాలా వీరికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తేలను అనుగ్రహించాడు. వీరి ఒక కుమారుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహురాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారి అల్లుడు కూడ.

వారి పెద్ద కుమారుడు సుల్తాన్ ముహమ్మద్ ఖాన్ గారు ఈ విధముగా వ్రాసారు: నా తల్లిగారి మొదటి కుమారుడు ఒక దుర్ఘటన వలన రెండు సంవత్సరాల వయస్సులో మృతి చెందాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ గారు జనాజ నమాజ్ చదివించుతూ అల్లాహ్ తాలా ఇందుకు అధికముగా ప్రతిపలములు అందించుగాకా! అని దుఆ చేశారు. అతడు అందముగా, ఎక్కువ వయస్సును పొందుతాడు అని కూడ చెప్పారు. వీరి భర్తగారైన మలిక్ సుల్తాన్ గారితో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలా అతడు నవయువకుడిగా నీ భుజానికి అనుకొని నిలబడినట్లుగా నాకు కనిపిస్తుంది అని కూడ తెలిపారు.

మరల వారి కుమారుడు సుల్తాన్ అహ్మద్ ఖాన్ గారు ఇలా వ్రాసారు: నా అదృష్టమేమనగా బాల్యం నుండి నేటి వరకు నేను ఎక్కువగా నా తల్లిగారితోనే సమయాన్ని గడిపాను. ఎంతో ప్రేమాగా చూసుకునేది. తప్పులను క్షమించేవారు. ఏనాడు ఎవరి గురించి చెడుగా చెప్పలేదు. వీరి కుమార్తే మహ్మూద సుల్తాన గారు ఈ విధముగా తెలిపారు: మా తల్లిగారు పుణ్యాత్మురాలు. మౌనంగా ఉండే వారు. జమాఅత్ పట్ల నిజమైన ప్రేమాభిమానాలు కల్గిఉండేవారు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానాన్ని కల్గియుండేవారు. ఇలాగే ఉండాలని సూచించేవారు. ఎల్లప్పుడు సంతోషముగా ఉండేవారు, బంధువుమిత్రుల మంచి చెడులు చూసేవారు. వారి ఆతిథ్యం వంశీయులందరికి బాగా తెలుసు. ఎవరిని కూడ కించపరిచే వారు కాదు. ఇతరులను గూర్చి చెడుగా మాట్లాడడంను ఏ మాత్రం సహించేవారు కాదు. ఇలాంటి చెడు అలవాట్ల నుండి ఎల్లప్పుడు దూరంగా ఉండాలని మాకు నేర్పించేవారు. చెడు ప్రస్తావనలు కొనసాగు చోట నుండి లేచి వచ్చేది. అయిష్టతను చూపించేది. ఎల్లప్పుడు క్షమాగుణంతో వ్యవహరించేవారు. మా తండ్రిపై ప్రాణాలు తీయు దాడిచేసిన వారి కోసం కూడ ఎన్నడు శపనార్థాలు పెట్టలేదు. వారికి సన్మార్గంనుచూపమని అల్లాహ్‌తాలాతో దుఆ చేసేవారు. నిస్సహాయుల, రోగుల పట్ల చాలా మృదుతత్వాన్ని ప్రదర్శించేవారు. ఎడమచేతికి తెలియకూడని విధముగా ఎంతో గోప్యతతో వారికి సహాయం చేసేవారు.

వారి రెండవ కుమార్తే వజీహా గారు ఇలా వ్రాసారు: ఎల్లప్పుడు మౌనంగా ఉండేస్వభావం గలవారు. ఎక్కువగా దాన ధర్మాలు చేసేవారు. ఆ దానధర్మాలు కూడ ఇతరులకు తెలియకుండా చేసేవారు. వాటిని గూర్చి చెప్పుకోవడాన్ని కూడ వారు ఇష్టపడేవారు కాదు. అల్లాహ్ తాలా మృతురాలితో కరుణాదృక్పథంతో వ్యవహరించుగాకా!. వారి సత్కార్యములను వారి పిల్లలు కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!.

| | |
|---|---|
| **పవిత్ర ఖుర్ఆన్ బోధనలు** | **ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138)** |

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

(2వ పేజి తరువాత ) "బదర్ యుద్ధములో ముస్లిముల సంఖ్య 313. వారు నిరాయుధులు. కాని అవిశ్వాసుల సైన్య సంఖ్య వెయ్యి యుండెను. వారు పూర్తిగా ఆయుధములతో సన్నద్ధమైయుండిరి. ఈ అంతరమును చూచి బాహ్య రూపంలో కూడ ముస్లిములు విజయులగుదురని నమ్మలేము. మన యజమాని రసూలె పాక్ సల్లం ఒక గుడారములో ప్రవేశించి తన సర్వాధికారి అయిన దేవుని ఎదుట ఇట్లు వేడుకొనిరి. ఓ దేవుడా! నేడు ఈ గణించదగ్గ సమూహము అంతమైనచో అనంతరం నీ పేరును ఉచ్చరించే వారెవరు భూమి పై యుండరు. అల్లాహ్ తఆలా ప్రకోపము ఉద్రేకించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు ఆమోదించబడి ముస్లిములకు విజయము లభించెను.

ఇదే విధాముగా మక్కాలో ముస్లిములు తీవ్రముగా వ్యతిరేకించబడిరి. ఇద్దరు ఉమర్లు ముస్లిములను తీవ్రంగా వ్యతిరేకించుచుండిరి. వారు అల్లాహ్ తఆలాను ఇట్లు వేడుకొనిరి. ఓ అల్లాహ్ ఇద్దరి ఉమర్లలో ఒకరిని నాకు ప్రసాదించుము. అల్లాహ్ తఆలా వారి దుఆలను ఆమోదించుచు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)ను వారికి ప్రసాదించెను. హజ్రత్ ఉమర్ ఇస్లాంలో ప్రవేశించగానే మక్కా వ్యతిరేకులలో ఒక ఆందోళన మొదలైనది. అదే రోజు ముస్లిముల వ్యతిరేకతలో తగ్గుదల ఏర్పడినది. తద్వారా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు గొళ్లెం పెట్టిన గదులలో ప్రచారము చేసే బదులు బహిరంగంగా ప్రచారం చేయడం మొదలు పెట్టిరి.

ఆంహజ్రత్ సల్లం అరబ్ రాజులకు ప్రచార ఉత్తరములు వ్రాసిరి. ఈ సందర్భముగా సమయ భావము వలన దుఆతో సంబంధమ్ము వాటిలోని ఒక్క ఉత్తరమును ప్రస్తావించుట విశ్వాసమును బలపరచును. హుజూర్ ద్వారా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుజాఫా (రజి) ఈ ఉత్తరమును తీసుకొని కిస్రా రాజు ఆస్థానములోకి చేరిరి. కిస్రా ఆ ఉత్తరమును అనువాదకునికిచ్చి చదవి వినిపించమని ఆజ్ఞాపించెను. అనువాదకుడు ఆ ఉత్తరమును వినిపించగా కిస్రా కోపముతో ఆ ఉత్తరమును చింపి వేసి ఇట్లు ఆదేశించెను. ఈ ప్రవక్తృత్వ ప్రకటితుని వద్దకు ఒక ఉత్తరము వ్రాసి ఒక సైన్యాధికారి, ఒక సవార్ను పంపుము. ఉత్తరము అందగానే రాజు ఆస్థానములో హాజరు కావాలని ఆదేశము అందించుము.

కనుక కిస్రా ఆదేశమును తిరస్కరించినచో అతడు మిమ్ములను, మీ జాతిని సర్వనాశనము చేయును, మాతో రాగలరని ఆ దూతలు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపిరి. రేపు మీరు మరల నాతో భేటి కాగలరని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో అనిరి. వారు అల్లాహ్ తఆలాతో దుఆ చేసిరి. వైభవోపేతుడైన కిస్రా అహంకారమునకు శిక్షగా మేము అతనిపై అతని కుమారున్ని నియమించినామని అల్లాహ్ తఆలా వారికి సమాచారమందించెను. ఇటులపనే జరిగెను. ఈ సంఘటన రసూలె పాక్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యమును తెలుపనట్లే అల్లాహ్ తఆలా తన దాసుల దుఆలను వినునని స్పష్టము చేయును.

సమయమును దృష్టిలో వుంచుకొని నేనిప్పుడు సయ్యిద్నా నసూలె పాక్ సల్లం నిజమైన దాసుడు సయ్యిద్నా హజ్రత్ ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల ఆమోద రెండు సంఘటనలను ప్రస్తావింతును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సారి నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజి కుమారుడు అబ్దుర్రహీమ్ గారు తీవ్ర అనారోగ్యమునకు గురైనప్పుడు దుఆ చేయగా "దైవ నిర్ణయము మార్చరానిది, మృత్యువు తప్పదు" అని దైవవాణి అందినది. నవాబ్ గారు సర్వమును వీడి ఖాదియాన్ వచ్చుచున్నారు. వారి కుమారుడు మరణించినచో వారు విశ్వాసము కోల్పోయే అవకాశమున్నదనే ఆలోచన వారికి వచ్చెను. అందుకే వారు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఇట్లు వేడుకొనిరి. ఓ నా దవుడా! నేను ఈ బాలుని అరోగ్యము కొరకు సిఫారసు చేయు చున్నాను. బదులుగా చాలా గట్టిగా --- అనగా నా అనుమతి లేనిదే ఎలా సిఫారసు చేయుచున్నావని దైవవాణి అందెను. ఇప్పుడు చూడండి! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంత గొప్ప వ్యక్తులు. 13 వందల సంII ల నుండి ప్రపంచము వారి కొరకు నిరీక్షించెను. వారు సిఫారసు చేయగా అనుమతి లేనిదే సిఫారసు చేయుటకు మీరెవరని అల్లాహ్ తఆలా హెచ్చరించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. ఈ దైవవాణి అందగానేను పడిపోయినాను, శరీరము వణకడం మొదలయ్యెను. నా ప్రాణము పోవుచుండెను. కాని ఈ స్థితి ఏర్పడినప్పుడు --- అన్నప్పుడు మేము సిఫారసునకు అనుమతి ఇచ్చుచున్నామని అల్లాహ్ తఆలా అనెను. తద్వారా వారు సిఫారసు చేయగా అబ్దుర్రహీమ్ ఖాన్ ఆరోగ్యవంతులైరి.

ఇదే విధముగా హుజూర్ ఇట్లనిరి. హైద్రాబాద్ నివాసి అయిన అబ్దుల్ కరీమ్ నామము గల బాలుడు మా పాఠశాలలో విద్యార్థి. దైవ నిర్ణయము వలన అతన్ని పిచ్చి కుక్క కరిచెను. చికిత్స కొరకు మేము అతన్ని కసోలి పంపితిమి. కొన్ని రోజుల వరకు అతడు కసోలిలో చికిత్స పొందెను. తరువాత ఖాదియాన్ తిరిగి వచ్చెను. కొన్ని రోజుల తరువాత పిచ్చి కుక్క కరిసినందుకు వెలువడే పిచ్చితనపు లక్షణములు బహిర్గతం కావడం మొదలైనవి. నీరుతో భయపడడం మొదలు పెట్టెను. స్థితి భయంకరంగా మారినది. అప్పుడు స్వదేశము నుండి దూరమున్న అతని కొరకు నాలో తీవ్ర వ్యాకులత మొదలయ్యెను. దుఆ కొరకు ఒక ప్రత్యేక దృష్టి కలిగెను. ఆ వ్యక్తి కొన్ని గంటలలోనే మరణించునని ప్రతి ఒక్కరు భావించుచుండెను. విధి లేక అతన్ని బోర్డింగ్ నుండి తీసి బయట విడిగా ఒక గృహములో ఇతరుల కంటే దూరముగా జాగ్రత్తగా వుంచబడెను. కసోలి ఆంగ్ల వైద్యులకు ఒక టెలిగ్రామ్ పంపబడెను. ఈ స్థితిలో ఇతని కొరకు ఏదైనా చికిత్స యున్నదా అని విచారించబడెను. అక్కడి నుండి టెలిగ్రామ్ ద్వారా ఇట్లు సమాధానము వచ్చెను. "నథింగ్ కేన్ బి డన్ అబౌట్ అబ్దుల్ కరీం" అనగా ఈ స్థితిలో అతనికి ఎలాంటి చికిత్స చేయలేము. కాని ఆ నిరుపేద, దూర ప్రాంత వాసి కొరకు నా హృదయములో చాలా శ్రద్ధ కలిగినది. ఇతడు చనిపోయినచో చాలా పెద్ద ఎత్తున శత్రువులు అవహేళన చేయుదురని నా మిత్రులు కూడ అతని కొరకు దుఆలు చేయాలని చాలా పట్టు పట్టిరి. అప్పుడు నా హృదయము అతని కొరకు తీవ్ర బాధ, వ్యాకులతకు గురయ్యెను. అసాధారణ శ్రద్ధ ఏర్పడినది. అది తన ప్రయత్నముతో కలుగలేదు. కేవలం అల్లాహ్ తఆలా తరపున ఏర్పడినది. ఇది ఏర్పడినచో అల్లాహ్ తఆలా అనుమతితో అది ప్రభావము చూపును. దానితో మృత్యువు కూడ జీవించే అవకాశముండును. సారాంశమేమనగా అతని కొరకు అల్లాహ్ ఆమోద స్థితి ఏర్పడినది. ఆ శ్రద్ధ ఉన్నత స్థితికి చేరినప్పుడు ఆ మృతునిలో జీవించే లక్షణములు మొదలైనవి. ఒకప్పుడు అతడు నీరుతో భయపడుచుండెను. వెలుతురుతో దూరము పారిపోవుచుండెను. ఒక్క సారిగా ఆరోగ్యము మెరుగు పడడం మొదలయ్యెను. నిర్భయముగా నీరు త్రాగి, నీటితో వజూ చేసుకొని నమాజ్ కూడ చదివెను. రాత్రంతా నిద్ర పోయెను. భయపడే, పశువు స్థితి దూరమయ్యెను. చివరకు కొన్ని రోజులలో అతడు ఆరోగ్యవంతుడయ్యెను. అతనిలో బహిర్గతమైన పిచ్చితనము అతన్ని చంపుటకు కాక అల్లాహ్ తఆలా సంకేతము బహిర్గతమగుటకేనని నా హృదయములో వెంటనే ఆలోచన వేయబడెను. ఒకరిని పిచ్చి కుక్క కరిచిన తరువాత పిచ్చితనపు లక్షణములు బహిర్గతమైనచో బ్రతికిన సంఘటన లేదని అనుభవజ్ఞులు అభిప్రాయ పడుచున్నారు.

| | |
|---|---|
| **హదీస్ వాఖ్యములు** | **"ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"** **(అబూ దావూద్, కితాబుల్ మనాసిక్)** |

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 11 NOV 2021 Issue No. 45.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

నేను నా మిత్రులకు తెలువునదేమనగా బాగుగా గుర్తుంచుకొనుము. హృదయపూర్వకముగా వినుము. హృదయములో భద్రపరచుకొనుము. అల్లాహ్ తఆలా తన అంతిమ పుస్తకము పవిత్ర ఖుర్‌ఆన్‌లో తన ఉనికి, దైవ ఏకత్వమును గట్టి నిదర్శనములతో, నిరూపించెను. ఒక గొప్ప ఉనికి, కాంతి గలదు. ఆ శక్తివంతమైన ఉనికి శక్తులు, విచిత్రములను చూచి కూడ అతని ఉనికిలో సందేహములు, అనుమానాలను వ్యక్తపరచు దురదృష్టవంతులని నిజముగా గుర్తుంచుకొనుము. అల్లాహ్ తఆలా తన శక్తివంతమైన ఉనికి, విధేయతార్హత గల ఉనికి సాక్ష్యము గురించియే ఇట్లనెను. --- (ఇబ్రాహీమ్) భూమ్యాకాశములను పుట్టించితిని అల్లాహ్ తఆలా ఉనికిలో కూడ అనుమానము కలుగవచ్చునా ? ( హఖీఖతుల్ వహీ పుట 46,47)

**ఇప్పుడు నేను అహ్మదియ్యా జమాఅత్ ఖలీఫాల దుఆల ఆమోద విశ్వాసభరిత సంఘటనలను ప్రస్తావింతును.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు తమ ఒక దర్స్‌లో ఇఖ్లాస్ అధ్యాయ విశ్లేషణలో ఇట్లు తెలిపిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మహిమలలో ఒకటి వారి దుఆల ఆమోదము. ఇందులో పోటీకి ప్రపంచ వ్యాప్త క్రైస్తవులు, ఆర్యులు, మొ॥ వారికి పదే పదే సవాలు విసరడమైనది. కాని వారికి పోటీగా నిలిచే అర్హత ఎవరికి లేదు. (జమీమా అఖ్బారె బదర్ : పుట 39)

గౌ॥ ఖాజీ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ దుఆ ఆమోద సంఘటనల పరంపరలో ఒక సంఘటన ఇట్లు వ్రాసిరి. "లఖ్నౌ నివాసి షేఖ్ ముహమ్మద్ ఉమర్ గారు లాహోర్ మెడికల్ (కళాశాల)లో చదివేవారు. (తదనంతరం అహ్మదియ్యా జమాఅత్‌లో వీరు డా॥ ముహమ్మద్ ఉమర్‌గా, వినమ్రులుగా, బాబూ అబ్దుల్ హమీద్ రైల్వే ఆడిటర్ గారి అల్లునిగా పేరు పొందిరి. ఆరంభము నుండే స్వతంత్ర స్వభావము కలిగి యుండిరి. ఎవరి ఎదుట మోకరిల్లే వారు కాదు. నమాజ్, ఉపవాసములలో క్రమం తప్పేవారు కాదు. తహజ్జుద్ కూడ చదివేవారు. అతిథి మర్యాదలు చేసేవారు, పేద రోగుల పాలిట సహానుభూతి చూపేవారు. దుఆ కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ సేవలో హాజరయ్యేవారు. మెడికల్, ఉపాధ్యాయులు, పెద్దలతో వారికి పడేదికాదు. ఏదో ఒక సాకుతో నన్ను ఫేయిల్ చేస్తారని వారు భావించేవారు. రెండు సం॥లు వరుసగా ఫెయిల్ చెయ్యగా ఉద్దేశపూర్వకముగానే హజ్రత్ ఖలీఫా అవ్వల్ భావాలను ఉద్రేకింపజేయుచు వారి సమావేశములో నన్ను ఉద్దేశించి స్పష్టమైన గట్టి పదములలో అవిశ్వాస తరహాలో ఇట్లనిరి. 'దేవుడు లేనే లేడు, వున్నా అతని శక్తి మెడికల్ పర్యవేక్షకుల ముందు నడవడం లేదు.'

హజ్రత్ మౌల్వీ గారు విని కనులు పైకి లేపి ఇట్లనిరి. "సరే". అనంతరం తమకు సంబంధించిన పనిలో నిమగ్నమైరి. అదే సం॥ ముహమ్మద్ ఉమర్ గారు ఉత్తీర్ణులై, డా॥ అయిరి. తరువాత ఏదో ఒక విధముగా ఈ విషయము నాకు చెప్పుటకు, ఏ ముఖముతో హాజరు కావాలని నా వద్దకు వచ్చిరి. సరే వేల్దాం పదా అని నేనన్నాను. కూర్చొనగానే ముహమ్మద్ ఉమర్ ఉత్తీర్ణులైనాడని అన్నాను. వారు రజియల్లాహు అన్‌హు వారినుద్దేశించి 'చూడుము నా శక్తిమంతుడైన దేవుని శక్తి ప్రదర్శనను' అని అనిరి.

*(హయాతె నూరుద్దీన్ పుట 432, 433)*

హజ్రత్ సయ్యదహ్ మెహెర్ ఆపా రజియల్లాహు అన్‌హు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ దుఆకు సంబంధించిన ఒక సంఘటనను ఇట్లు వ్రాసిరి. "ఈ దుఆల ఆమోద వ్యక్తి వైభవమును నిరూపించు మరో సంఘటన ఇదే కాలమునకు చెందినది. దేశ విభజన తరువాత క్లిష్ట పరిస్థితులు ఎదురైనవి. ఇస్లాం శత్రుత్వములో పట్టా పొందిన వారు విడిచిపెట్టేవారు కాదు. కేవలము అహ్మదియ్యత్ శత్రుత్వము వలన చి॥ గౌ॥ మియా నాసిర్ అహ్మద్ (రహ్మ), మిర్జా షరీఫ్ అహ్మద్ రజియల్లాహు అన్‌హును బంధించనైనది. వారు వ్యాకులతకు గురి కావడం సహజమైన విషయము. నా కుమారుడు, నా సోదరుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినందుకే బంధించబడినారను విషయములో వారు తృప్తి కలిగి యున్నారనుటలో సందేహము లేకుండెను. ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ధార్మిక నాయకులు. ధార్మిక మార్గములో పరీక్ష కూడ అనివార్యమే. ఇది ప్రవక్తృత్వ సాంప్రదాయము కూడ.

వేసవి రోజులలో, రబ్వా వేడి వాతావరణములో ఇషా సమయమున మేము రోజువారిగా వరండాలో కూర్చొనియుంటిమి. పై అంతస్తు అయినను వేడిలో తగ్గుదల లేకుండెను. రాత్రి భోజనము మేము కలిసే భుజించుచుంటిమి. అప్పుడు వారు వేడి ప్రతాపం, దాని వలన వ్యాకులతను వ్యక్తపరిచిరి. అనుకోకుండా నా నోట ఇట్లు వెలువడెను. 'మియా నాసిర్ గారు (హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహ్), మియా గారు (హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారు రజియల్లాహు అన్‌హు) ఈ వేడిలో ఎలా యున్నారో ?అక్కడ (కారాగారములో) ఏ వసతులు యున్నాయో దేవునికే తెలుసు. సమాధానముగా వారిట్లనిరి. "అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారి నేరము లేక పోవడమనే నేరములోనే బంధీలైరి. నా దేవునిపై నాకు పూర్తిగా నమ్మకము, విశ్వాసమున్నది. అతడు త్వరలోనే వారిని విడుదల చేయును."

ఆ తరువాత నేను చూచినదేమనగా వారి ముఖ రంగు మారిపోయినది. వారు ఇషా ప్రార్థన కొరకు నిలబడిరి. రోధనతో కూడిన ఆ దృశ్యమును నేను మరచిపోలేను. అప్పుడు నా కనులు చూచిన దాని స్థితిని వ్రాయలేను. ఆ రోధనలో బాధ, వ్యాకులత కూడ యుండెను. అందులో విశ్వాసము, సంపూర్ణ నమ్మిక బహిర్గతము కూడ యుండెను. అందులో ప్రేమ, ఆప్యాయత స్థితులు కూడ యుండెను. ఇదే దృశ్యమును నేను తహజ్జుద్ సమయములో కూడ చూచినాను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు దుఆలను గట్టి శబ్దముతో, ఎంతో నిరాడంబరత, రోధనతో యాచించుచుండిరి. వారి దుఆల రాత్రి మౌనములో ఎంత గట్టిగా యుండెననగా ఈ శబ్దమును మా ఇంటి చుట్టు ప్రక్కల పిల్లల గృహాలకు తప్పక చేరినది కావచ్చు.

పొద్దెక్కిన తరువాత తపాలా సమయము కాగానే అందినమొదటి టెలిగ్రామ్ హజ్రత్ మయా గారు, చి॥ నాసిర్ అహ్మద్ గారు విడుదలైనారను శుభవార్తతో వచ్చెను. ఎంత తొందరగా నా దేవుడు దుఆ ఆమోద సంకేతమును చూపెను. అల్‌హందులిల్లాహ్."

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ బహాయీలను ఉద్దేశించి ఇట్లనిరి. "బహాయీల నాయకుడు పవిత్ర ఖుర్‌ఆన్‌ను రద్దు చేసినచో నాతో దుఆల ఆమోద పోటీలో పాల్గొనుటకు సిద్ధముగా యున్నచో మైదానములో రావచ్చును. ఈ పోటీలో అల్లాహ్ తఆలా నా దుఆను వినునని అల్లాహ్ తఆలా నిరూపించును. ఎందుకనగా నేను నిజమైన, సజీవమైన ఇస్లాం ధర్మమును పాటించుచున్నాను."

(అల్‌ఫుర్ఖాన్ రబ్వా మార్చి 1968 పుట 2)

**126 వ ఖాదియాన్ వార్షిక బహిరంగ సభ దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించబడును.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz